కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్: ఆదివారం, 5 మే 2024
సంపుటి: 14, సంచిక: 30, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## నేడు రాష్ట్రానికి రానున్న రాహుల్

### ఉదయం నిర్మల్‌లో బహిరంగ సభ

### సాయంత్రం ఆలంపూర్‌లో మీటింగ్



**హైదరాబాద్ మే 4(నిఘా న్యూస్):** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ -మిగతా 2వ పేజీలో

## మరో నాలుగు రోజుల్లో... 48 డిగ్రీలకు చేరనున్న ఎండలు

### కరీంనగర్ జిల్లా వీణవంకలో 46.8 నమోదు



2

## ఒక్క రైతు నైనా... మోడీ ఇప్పటివరకు కలిశాడా

### ఆయనకు సూటు బూట్లు ఉన్న కార్పొరేట్ మిత్రులే కావాలి

### రాహుల్ యువరాజు అయితే మోడీది చక్రవర్తి పాలన

### రాజప్రసాదం వీడి రాని నిరంకుశ నేత

### గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు



**అహ్మదాబాద్ మే 4(నిఘా న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సోదరుడు రాహుల్ గాంధీని యువరాజుగా సంబోధిస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం రాహుల్ 4,000 కిలోవిరీటర్లు పాదయాత్ర చేస్తే, ప్రధాని మోదీ తన రాజభవనంలో కూర్చుని రైతుల దుస్థితిని పట్టించుకోవడం లేదని గుజరాత్‌లోని బనస్ కాంతలో -మిగతా 2వ పేజీలో

## చిల్లర మాటలు... ఉద్దెర పనులు

### పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు : కేటీఆర్



### చిత్తశుద్ధి ఉంటే కొత్త జిల్లాలు కొనసాగించాలి

### కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తన

### చేనేతల బతుకులను బజారుకీడ్చిన రేవంత్

### అంబేద్కర్‌ను అవమానించిన రేవంత్

### 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కనీసం దండ వేయలేదు

### వికేంద్రీకరణ తర్వాత ప్రజల ఆదాయం పెరిగింది

### మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**సిరిసిల్ల,మే 4(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ విరీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది. ప్రభుత్వం నుంచి ఏందంటే నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేవిరీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ -మిగతా 2వ పేజీలో



## గందరగోళంగా పెన్షన్ల వ్యవహారం

### బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు

02

### 97.91 శాతం లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ







## నేడు నీట్ ప్రవేశ పరీక్ష

### నిముషం ఆలస్యం అయినా నో ఎంట్రీ

**హైదరాబాద్ మే 4 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5న నీట్ యూజీ2024 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆదివారం మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరుగుతుంది. ఇప్పటికే అడ్మిట్ కార్డులను విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహణకు అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. ఈ పరీక్షకు 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు -మిగతా 2వ పేజీలో

## కరసేవకులను.... దహనం చేసిన వారికి లాలూ అండ

### సోనియా హయాంలో లాలూ తీరు దారుణం

### బీహార్ ప్రచారంలో విమర్శలు పెంచిన ప్రధాని మోడీ





**పాట్నా,మే 4(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాగ్బాణాల జోరు పెరుగుతోంది. బీహార్‌లోని దర్భంగాలో శనివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఘాటు విమర్శలు చేశారు. 2002 గోద్రా రైలు దహనం ఘటనను ప్రస్తావిస్తూ, కరసేవకులను సజీవ దహనం చేసిని వారిని రక్షించేందుకు సోనియా గాంధీ హయాంలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని ఆరోపించారు. కల్లోలిత సమయాల్లో కూడా -మిగతా 2వ పేజీలో

## కెసిఆర్ ముక్కు నేలకు రాస్తావా..!



### ఆగస్టు 9 లోపు రైతుల రుణాలన్నీ మాఫీ

### రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

### అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్ అయితే.. ఈ పోరు మనకు ఫైనల్

### కొత్తగూడెం జన జాతర సభలో రేవంత్ రెడ్డి

### సింగరేణి కాపాడుకుంటాం: భట్టి

### ప్రజల ఓట్లే గీటురాయి: మంత్రి తుమ్మల

### బీఆర్ఎస్, బీజేపీది తెరవెనుక డ్రామా: మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం మే 4(నిఘా న్యూస్)** లోకసభ ఎన్నికల్లో యావత్ దేశంలోనే కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డి సాధిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో నిర్వహించిన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి ఖమ్మం స్థానంలో రఘురాం రెడ్డిని నిలిపారని అన్నారు. ఖమ్మంకు గొప్ప చరిత్ర ఉందని,చైతన్యవంతమైనదని, రైతుల హక్కుల మీద ఘనమైన పోరాటాలు చేసిందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు మనం సెమీఫైనల్ గా భావించి సక్సెస్ అయ్యామని, ఇక ఫైనల్ పోరు అయిన ఈ లోక్ సభ ఎన్నికల్లో -మిగతా 2వ పేజీలో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావే ప్రధాన నిందితుడు

### ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతూ కోర్టులో మెమో దాఖలు



**హైదరాబాద్ మే 4(నిఘా న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా -మిగతా 2వ పేజీలో

## మోడీ బలమైన నేత : చంద్రబాబు


### దేశంలో మళ్లీ ఎన్డీఏదే అధికారం

### ఎపిలోనూ కూటమిదే విజయం

### హెూదా కారణంగానే బిజెపితో విభేదించా

### జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు

### జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు



**అమరావతి,మే 4(నిఘా న్యూస్):** ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే గెలుపు అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, ఎపిలోనూ ఎన్డీఎ విజయం ఖాయమని అన్నారు. ప్రత్యేక హెూదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని ఆయన -మిగతా 2వ పేజీలో

## సొంత తండ్రి పేరును... ఎఫ్ఐఆర్‌లో చేర్పించిన జగన్

### చంద్రబాబుకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదు

### ఒక్క సాక్ష్యం అయినా.. ఒక్క ఆధారం అయినా చూపించగలరా

### జగన్ మానసిక పరిస్థితి చూస్తుంటే భయంగా ఉంది : షర్మిల



**కడప మే 4(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్ మానసిక పరిస్థితి చూస్తుంటే తనకు భయంగా ఉందని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఫైర్ అయ్యారు. 'జగన్ మానసిక పరిస్థితి గురించి నాకు భయంగా -మిగతా 2వ పేజీలో



## రైతన్నలకే... భూమిపై సర్వ హక్కులు

02

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశ్యం ఇదే

### తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం

### భూములు ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదు

### హిందూపురం ప్రచారంలో జగన్ స్పష్టీకరణ

## ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు

### చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలపై ముఖ్యమంత్రి ఫైర్



02

## నేడు రాష్ట్రానికి రానున్న రాహుల్

(మొదటి పేజీ తరువాయి)
ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండుసార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్ లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ విరీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

## నేడు నీట్ ప్రవేశ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)
చేసుకున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు కాకుండా, ఈ పరీక్ష మొత్తం 13 భాషలలో పెన్,పేపర్ విధానంలో నిర్వహించబడుతుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. నిబంధనలకు, షరతులకు పరీక్ష నిర్వహణ కు సంబంధించిన నీట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిటీ కోఆర్డినేటర్ మంజుల దేవి వివరాలను వెల్లడించారు. నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అన్నారు. పరీక్షకు 5205 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. ఉదయం 11:30 నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఐడెంటిటీ ప్రూఫ్ వెంట తీసుకురావలసి ఉంటుందన్నారు.

## కరసేవకులను.... దహనం చేసిన వారికి లాలూ అండ

(మొదటి పేజీ తరువాయి)
బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడటం విపక్షాలకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగానే బీహార్ షెహజాదా (తేజస్వి యాదవ్) తండ్రి (లాలూ) గోద్రా రైలు దహనకాండకు పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నం చేశారని, సోనియాగాంధీ హయాంలో ఇది జరిగిందని ప్రధాని చెప్పారు. పశుగ్రాసం కుంభకోణంలో దోషి అయిన లాలూ అప్పుడు రైల్వే శాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఒక దర్యాప్తు కమిటీని కూడా వేశారని, గోద్రా అమానుష ఘటనకు పాల్పడినట్టు చెబుతున్న వారిపై క్రిమినల్ ఆరోపణల్లో నిజం లేదంటూ నివేదిక తెప్పించుకున్నారని, అయితే ఆ నివేదికను కోర్టు చెత్తబుట్టలో పడేసిందని మోదీ చెప్పారు. రాహుల్, తేజస్వి యాదవ్ పేర్లను ప్రధాని నేరుగా ప్రస్తావించకుండా వారిపై వ్యంగ్యోక్తులు గుప్పించారు. 'ఢిల్లీలో ఒక యువ రాజు ఉన్నాడు. పాట్నాలో కూడా ఒక యువరాజు ఉన్నాడు. ఒక యువరాజు చిన్నప్పటి నుంచి ఈ దేశాన్ని తన రాజ్యంగా అనుకుంటూ ఉంటాడు. మరో యువరాజు బీహార్ తన రాజ్యం అనుకుంటాడు. ఇద్దరి రిపోర్టు కార్డులు కూడా ఒక్కటే. స్కాములు, ఆటవిక పాలన తప్ప వారి ప్రోగ్రెస్ కార్డులో ఏవీ కనిపించవు' అని మోదీ విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు అంటూ రిజర్వేషన్ల అంశాన్ని 'ఇండియా' కూటమి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. మతం పేరుతో రిజర్వేషన్లు ఉండరాదనే బాబా సాహెబ్ అంబేద్కర్, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయాలకు భిన్నంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని తప్పుపట్టారు.

## సొంత తండ్రి పేరును... ఎఫ్ఐఆర్‌లో చేర్పించిన జగన్

(మొదటి పేజీ తరువాయి)



ఉంది. అద్దం పంపిస్తున్నా.. మీకు మీ మొహం కనిపిస్తుందా చంద్రబాబు ఫేస్ కనిపిస్తుందా నేను చంద్రబాబుతో చేతులు కలిపినట్లు.. కంట్రోల్ చేస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క సాక్ష్యం అయినా.. ఒక్క ఆధారం అయినా చూపించగలరా ? జగన్ భ్రమలో ఉన్నాడు. జగన్ ఏదో ఊహల్లో ఉన్నట్లు ఉంది. జగన్ వైఖరి మాలోకంను తలపిస్తుంది. నా జన్మకి నేను చంద్రబాబును ఒక్కసారి మాత్రమే కలిశాను. అదికూడా నా కొడుకు పెళ్లికి పిలవడానికి మాత్రమే వెళ్లాను. ఆనాడు వైఎస్ఆర్ కూడా పెళ్లి కార్డు ఇవ్వడానికి వెళ్ళారు. ఆ స్ఫూర్తితోనే నేను చంద్రబాబును పెళ్లికి పిలవడానికి వెళ్లాను. నేను 5 నిమిషాలు కూడా ఏనాడూ బాబుతో మాట్లాడలేదు.' అని షర్మిల చెప్పుకొచ్చారు. జగన్ మానసిక పరిస్థితిపై నాకు ఆందోళనగా ఉంది. జగన్ గారు.. మీరు అద్దం చూస్కోండి.. మీకు వీరీ మొహం కనిపిస్తుందా. చంద్రబాబు మొహం కనిపిస్తుందా సునీత చేస్తున్న న్యాయ పోరాటం వీరీకు కనిపించడం లేదా హత్య వెనుక అవినాష్ రెడ్డి హస్తం, వీరీ హస్తం లేకుంటే వీరీకు భయం ఎందుకని సీఎం జగన్‌ను షర్మిల నిలదీశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పేరును సీబీఐ చార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్ కాదని మరోమారు స్పష్టం చేశారు. సీబీఐ చార్జిషీట్‌లో పేరు చేర్పించింది జగన్ అని పునరుద్ఘాటించారు.

## మరో నాలుగు రోజుల్లో... 48 డిగ్రీలకు చేరనున్న ఎండలు

**హైదరాబాద్ మే 4(నిఘా న్యూస్):** రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేటి వరకు రాష్ట్రంలో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరిస్తోంది.

# కెసిఆర్ ముక్కు నేలకు రాస్తావా..!



(మొదటి పేజీ తరువాయి)
ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. గుజరాత్ జట్టుకు నరేంద్రమోదీ కెప్టెన్ అయితే తెలంగాణా టీం కు రాహుల్ గాంధీ కెప్టెన్ కాబట్టి ఫైనల్ దుమ్మురేపి కప్పు గెలవాలి అన్నారు.అంతటా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలపైనే ఉందని,మీ రక్తాన్ని చెమటగా మార్చి ముమ్మర ప్రచారం చేయాలని కోరారు. రఘురాం రెడ్డి పక్షాన అండగా ఉ%శీ%టున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే మీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమం మొదలైందే కొత్తగూడెం నుంచి అంటూ గుర్తు చేశారు. గత ఎన్నికలను పరిశీలిస్తే బీఆర్ఎస్ కపట నాటకాలను ఇక్కడి ప్రజలు నమ్మలేదని తెలిపారు.నామా గెలిస్తే మంత్రి ఎలా అవుతాడు కేసీఆర్ ? బీఆర్ఎస్ నుంచి నామా గెలిస్తే కేంద్ర సంకీర్ణంలో మంత్రి అవుతాడు అని చెప్పిన కేసీఆర్.బీజేపీ పంచనే ఉన్నావని ఒప్పుకున్నావు కదా అని ప్రశ్నించారు.బోర్లా పడి బొక్కలు విరిగిన కేసీఆర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మొత్తనికే పక్కకు నెట్టాలన్నారు.ఆ నాడు తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు తల్లిని చంపి బిడ్డను బతికించారు.అని బీజేపీ కూసిందని, ఇప్పుడు తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.కొత్త ఫ్యాక్టరీ లు, రైల్వే కోచ్ లు రాష్ట్రం అడిగితే కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు.

రైతు భరోసా పథకం ద్వారా 7.5 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగింది. మిగతా నాలుగు లక్షల రైతులకు త్వరలోనే రైతు భరోసా ఇస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు చేసినా వాటి వడ్డీలు కట్టుకుంటూ అందరికీ పథకాలు వర్తింపజేస్తూ, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు.ఆగస్టు తొమ్మిది లోపు రైతుల రుణమాఫీ అమలు చేసి తీరతామన్నారు.అప్పుడు ముక్కు నేలకు రాస్తావా..? కేసీఆర్ అని సవాల్ విసిరారు. భద్రాచలం రాముడి సాక్షిగా అన్నీ అమలు చేసి చూపుతామని అభయమిచ్చారు.

కేసీఆర్ పాలనలో సింగరేణి నిర్వీర్యం చేశారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థను కాపాడుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సింగరేణి కార్మికుల కోసం రూ. కోటి బీమా పాలసీ తీసుకొచ్చామని ప్రకటించారు. మూసివేసిన థర్మల్ పవర్ స్టేషన్ ని తిరిగి వాడకం లోకి తీసుకొచ్చి, మళ్ళీ వెలుగులు నింపుతామన్నారు. ఎక్కడా కరెంటు కోత లేకుండా సరఫరా చేస్తున్నామని, విపక్షాలు తప్పుడు ప్రచారం ఆపాలని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర పాలన ఎంత బాగుందో చెప్పడానికి పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని, ప్రజల ఓట్లే గీటు రాయి అని తెలిపారు.ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలు మనం తెచ్చుకోవాలి అంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు.

బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఖమ్మంలో నామా ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతాడని కీసీఆర్ చెప్పిన మాటను బట్టి వారి తెరవెనుక డ్రామా బయట పడిందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావే ప్రధాన నిందితుడు

(మొదటి పేజీ తరువాయి)
పోలీసులు తేల్చేశారు. ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతో కోర్టులో మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఖాకీలు నిందితుడిగా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ధ్వంసంలో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అని.. ఆయన ఆదేశాలతోనే ప్రణీత్ రావు హార్డ్ డిస్క్ ధ్వంసం చేసినట్లు విచారణలో బయటపడింది. ప్రభాకర్ రావు చెప్పిన నెంబర్లను ప్రణీత్ రావు టాపింగ్ చేసినట్లు బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత ప్రభాకర్ రావు అమెరికా వెళ్ళిపోయారు. దీంతో ప్రభాకర్ రావు కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు.

## మోడీ బలమైన నేత: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)
అభివర్ణించారు. శనివారం విజయవాడలో జాతీయ వీరీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారా చంద్రబాబు నాయుడు పలు ఆసక్తికర అంశాలు తెలిపారు.రానున్న ఎన్నికల్లో మళ్లీ నరేంద్ర మోదీనే వస్తారని.. ఇది 100 శాతం నిజమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందా అని ప్రశ్నించగా ఎన్డీయేనే అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. 2019కి ముందు ఎన్డీయే నుంచి ఎందుకు బయటకు వచ్చారని ప్రశ్నించగా రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన సమయంలో పలు అంశాలు అమలు చేసినా రాష్ట్రానికి మాత్రం ప్రత్యేక హోదా అయితే ఇవ్వలేదన్నారు. ఆ క్రమంలో వారితో విభేదించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అదే క్రమంలో ప్రతిపక్షనేతగా వైయస్ జగన్. తాను అధికారం లోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకు వస్తానంటూ ప్రజలకు హావీరీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ తర్వాత ఏం జరిగిందని చంద్రబాబు ప్రశ్నించారు. కానీ నరేంద్ర మోదీతో పోల్చుతూ.. రాహుల్ గాంధీకి మద్దతు అయితే ఇవ్వలేదని అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆ క్రమంలో ప్రత్యేక హోదా కోసమే.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏతో విభేదించామని చంద్రబాబు మరోసారి పునరుద్ఘాటించారు. ఇక ప్రధాని మోదీ, చంద్రబాబు ఇద్దరు అభివృద్ధి కొరకే పని చేస్తారా అంటే అవునని చంద్రబాబు సమాధానం ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించేందుకే మోదీతో కలిశారా అంటే జగన్ మోహన్ రెడ్డి ఏమిటని ప్రశ్నించారు. అంతేకాదు అతడు రాజకీయంగా చేసింది ఏమిటని చంద్రబాబు నిలదీశారు. మోదీ బలమైన నాయకుడు అని వీరీరు భావిస్తున్నారా? ఆ క్రమంలో కేంద్రానికి మద్దతు ఇస్తున్నారా? ఆ క్రమంలోనే తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మద్దతు ఇస్తుందని భావిస్తున్నారా? అంటే అవునని చంద్రబాబు ఈ సందర్భంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం ఒకరి కోసం ఒకరు పని చేసుకొనే విధంగా ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఆ క్రమంలో ప్రతీ విషయంలో అభివృద్ధి జరగాలన్నారు. కేంద్రంలో మోదీ వచ్చి.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి వస్తే.. ఎన్డీఏ కూటమిలో వీరీరు భాగస్వాములవుతారా అని ప్రశ్నించగా ఒకానొక సమయంలో లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించిందని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే ఎటువంటి పరిస్థితుల్లో కేంద్ర మంత్రి పదవులు కోసం టీడీపీ బేరాలాడిన సందర్భాలు అయితే లేవన్నారు. ఇక తన ఎజెండా కేవలం అభివృద్ధి మాత్రమేనని.. అదీకూడా ఎప్పుడు ఆ అభివృద్ధినే ఆకాంక్షిస్తానని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చాలా క్లియర్‌గా ఉందన్నారు. అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో చోటు చేసుకున్న పరిణామాలపై చంద్రబాబును ప్రశ్నించగా ఆ సమయంలో కొన్ని సెంటిమెంట్లు చాలా బలంగా పని చేస్తాయన్నారు. అయితే ఎన్నికల్లో గెలుపు ఓటములు ఆయా పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. అదే సమయంలో మనం ఏమి చెప్పినా ప్రజలు సరిగ్గా అర్థం చేసుకునే పరిస్థితి ఉండదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆ క్రమంలోనే గత ఎన్నికల్లో ఓటమిపాలయ్యామన్నారు. భారత రాజకీయాల్లో సరికొత్త జోడి మోదీ, బాబు విజయం సాధిస్తారా? అని ప్రశ్నించగా.. కేంద్రంలో మోదీ, ఇక్కడ ఎన్డీఏ అంటూ చంద్రబాబు సమాధానం ఇచ్చారు. అయితే ఇది వంద శాతమా అంటే.. వెయ్యి శాతమంటూ చంద్రబాబు చమత్కరించారు.

## చిల్లర మాటలు... ఉద్దేర పనులు

(మొదటి పేజీ తరువాయి)
ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి..

వీరీకు దమ్ముంటే ఆరు వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు. ఇప్పుడేమో దేవుళ్ల వీరీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడని కేటీఆర్ విమర్శించారు.

## ఒక్క రైతు నైనా... మోడీ ఇప్పటివరకు కలిశాడా

(మొదటి పేజీ తరువాయి)
శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు. నా సోదరుడిని ఆయన షెహజాదా అని పిలుస్తారు. నా సోదరుడు 4 వేల కిలోవీరీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మరోవైపు, మన చక్రవర్తి నరేంద్ర మోదీ రాజభవనాల్లో ఉంటారు. నిస్సహాయ రైతులు, మహిళల అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థమవుతాయి? అధికారం ఆయన చుట్టూ ఉంది. ఆయన చుట్టూ ఉండే వాళ్లు ఆయనను చూసి భయపడిపోతుంటారు. ఎవరూ ఆయనకు ఒక్క మాట కూడా చెప్పలేరు. ఎవరైనా ఒకవేళ తన గొంతు వినిపించాలనుకున్నా వారి గొంతు అణగదొక్కేస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. ప్రధానమంత్రి బడా వ్యక్తుల గురించే పట్టించుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కర లేదని ప్రియాంక విమర్శించారు. గుజరాత్ ప్రజలు మోదీని గౌరవించి ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోదీ కనీసం ఒక్క రైతునైనా కలుసు కోవడం వీరీరు ఎప్పుడైనా చూశారా వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి. తమకు ఓట్లు రావని తెలుసుకున్న తర్వాత ప్రధాని మోదీ చట్టాలను మారుస్తామంటున్నారని ఆక్షేపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకుంటోందని ప్రియాంక ఆరోపించారు. 'ప్రజలకు రాజ్యాంగ హక్కులు ప్రసాదించింది. అన్నింటికంటే పెద్ద హక్కు ఓటు హక్కు. రిజర్వేషన్ హక్కుతో పాటు ప్రశ్నించే హక్కు, ఆందోళన చేసే హక్కు దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించింది. అందువల్లే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇది కచ్చితంగా ప్రజల హక్కులను ఊడలాక్కోవడమే అవుతుంది' అని ప్రియాంక విమర్శించారు. ప్రపంచంలోనే విలక్షణ వ్యక్తిత్వం కలిగిన మహాత్మాగాంధీ ఈ గుజరాత్ గడ్డపైనే పుట్టారని, సర్దార్ పటేల్, వీర్ రాంచోడ్ రబ్రి కూడా ఇక్కడే జన్మించారని గుర్తు చేశారు. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం కోసం ఎందరో గొప్ప వ్యక్తులు పోరాటం చేశారని, దేశ విముక్తి తర్వాత రాజ్యాంగాన్ని ప్రసాదించారని, రాజ్యాంగం గొప్పతనాన్ని అందరూ గుర్తించాలని కోరారు.

## ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు



**నెల్లూరు మే 4(నిఘా న్యూస్):** నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడు. ఓ వైపు ఎన్డీఏలో కొనసాగుతూ మరో వైపు మైనార్టీలపై దొంగప్రేమ కురిపిస్తున్నాడని అంటూ చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం సెంటర్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉంటా.. తాము 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వెనుక బాటుకు గురైన వారి రిజర్వేషన్లు తొలగించడం కరెక్టేనా ఆరునూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ముస్లింలకు మత ప్రాతిపదికన 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు. వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్లు ఇవి. మళ్లీ ముస్లింల కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఓ ముదిరిపోయిన తొండ. ఇది కాదా ఊసరవెల్లి రాజకీయం, ముస్లిం రిజర్వేషన్లకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారా అంటూ సీఎం జగన్ నిలదీశారు.

## రైతన్నలకే... భూమిపై సర్వ హక్కులు

**హిందూపురం మే 4(నిఘా న్యూస్):** భూమివీరీద సంపూర్ణ హక్కులు రైతన్నలకు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని భూములు లాక్కోవడానికి కాదని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. వీరీ బిడ్డ భూములు లాక్కోడని ఇస్తాడని ప్రజలకు హావీరీ ఇచ్చారు. హిందూపురంలో ఎన్నికల బహిరంగసభలో జగన్ ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వీరీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ ఐవీఆర్ఎస్ కాల్స్ చేస్తూ దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు. ?వీరీ బిడ్డ జగన్ భూములు ఇచ్చేవాడే కానీ భూములు లాక్కునే వాడు కాదు. దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు అసలు నువ్వు మనిషివేనా అని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది రాబోయే రోజుల్లో గొప్ప సంస్కరణ అవుతుందని.. భూ వివాదాల వల్ల రైతులు, ప్రజలందరూ కూడా అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. కానీ, అలా ఎవరూ కూడా ఎవరి చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి రాకూడదని.. ఇప్పుడు చేస్తున్న సర్వే పూర్తైన తర్వాత ?ఈ భూములపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇలా ఇచ్చే ల్యాండ్ టైటిల్స్ కు ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు తరఫున, భూ యజమానుల తరఫున ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది, వారి పక్షాన నిలబడుతుందని హావీరీ ఇచ్చారు. ?ఇది చేయాలంటే ?మొదటగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. బ్రిటీష్ కాలం తర్వాత.. ఇప్పుడు వందేళ్ల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరాను సర్వే చేయిస్తున్నామని. సరిహద్దు రాళ్లు పెడుతున్నాం.. రికార్డులన్నీ అప్డేట్ చేస్తున్నామన్నా?. రైతన్నలకే పదిలంగా హక్కు పత్రాలు పంపిణీచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిగా 17 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తాం. అప్పుడు ప్రతి రైతన్న దగ్గర, ప్రతి ఒక్కరి దగ్గర వాళ్ల భూములకు సంబంధించిన పక్కా రికార్డులు ఉంటాయి. ?పూర్తి హక్కులతో రికార్డ్స్ అప్డేట్ అవుతాయి, సబ్ డివిజన్లు కూడా అవుతాయి. ఆ తర్వాత రైతులకు ఇచ్చే సంపూర్ణ హక్కులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఈ మొత్త అంశంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ మండపడ్డారు. ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకు కార్డ్2 సాఫ్ట్ వేర్ తో 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్లు చేసిన తర్వాత భూయజమానులకు డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా కార్డ్2 సాఫ్ట్ వేర్ అమలు జరుగుతోంది. పత్రాలల్లో తప్పులు ఉండకూడదని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఫార్మాట్ తీసుకొచ్చాం. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేసి ఫిజికల్ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరుగుతోందన్నారు. చంద్రబాబు చేసే ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో ఎప్పుడూ లేనివిధంగా రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 99 శాతం హావీరీలు అమలు అయ్యాయన్నారు. మొట్టమొదటిసారిగా ప్రభుత్వ బడుల పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు కనిపిస్తున్నాయి. గోరుముద్ద, అమ్మ ఒడి, పూర్తి ఫీజులతో ఇబ్బంది పడకూడదని జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన.. అక్కాచెల్లెమ్మలు తమ సొంత కాళ్ల వీరీద నిలబడేందుకు ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలు.. అవ్వాతాతలకు ఇంటికే పెన్షన్ కానుక. ఇవేవైనా గతంలో జరిగాయా?. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఉచిత బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూట 9గం. ఉచిత కరెంట్.. ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని ప్రశ్నించారు. మన బతుకులు బాగుపడాలన్నా. పేదల భవిష్యత్తు మారాలన్నా. లంచాలు లేని అవినీతి రహిత పాలన కొనసాగాలన్నా.. రెండు బటన్‌లు నొక్కాలని జగన్ పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు.

# గందరగోళంగా పెన్షన్ల వ్యవహారం



**అమరావతి మే 4(నిఘా న్యూస్):** రాష్ట్రంలో పండుటాకులపై జగన్ సర్కార్ పగబట్టింది. రాజకీయాల కోసం పెన్షన్ల వ్యవహారం గందరగోళంగా సాగుతోంది. దీంతో పెన్షన్‌దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత రెండు రోజుల పెన్షన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పెన్షన్ డబ్బులు అందక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అపసోపాలు పడి బ్యాంకులకు వస్తే బ్యాంకు అధికారులు పెట్టిన రూల్స్‌తో పెన్షన్‌దారులు నీరసించిపోతున్నారు. ఇంటికే వచ్చి పెన్షన్ ఇవ్వాలంటూ పెన్షనదారులు వేడుకుంటున్న పరిస్థితి.ఇటు శనివారం కూడా ఫించను కోసం వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. అకౌంట్లు ఇన్ ఆపరేటివ్‌గా ఉన్నాయి కాబట్టి రూ.500 అకౌంట్‌లో మెయింటెయిన్ చేయాలని సిబ్బంది చెబుతున్నారు. అప్పోసోప్పో చేసి బ్యాంకుల్లో సొమ్ము వేసినా నాలుగురోజులు యాక్టివ్ కావడానికి సమయం పడుతుందని సిబ్బంది తెలిపారు. పటమట యూనియన్ బ్యాంకుకు వెళితే పెన్షన్ ఇస్తారని చెప్పడంతో ఉదయాన్నే ఓ వృద్ధురాలు అక్కడికు చేరుకుంది. అయితే హోం బ్రాంచ్ బంటుమిల్లి అంటూ అక్కడి వెళ్లి పెన్షన్ తెచ్చుకోవాలి సిబ్బంది తెలిపారు. దీంతో వృద్ధులు ఏం చేయాలో తెలియక ఆవేదనతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఎదో ఒకటి చేసి పెన్షన్ సొమ్ములు ఇంటికే పంపాలని వృద్ధులు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటికి వచ్చి ఇవ్వాలని పెన్షన్ దారులు వేడుకుంటున్నారు. ఇప్పటికే రెండు సార్లు బ్యాంకుల చుట్టూ తిరిగినప్పటికీ

వృద్ధులు ఇంకా పెన్షన్ తీసుకోలేకపోయారు. అటు వికలాంగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. జేబులో పైసాలేదంటూ వికలాంగులు ఆవేదన చెందుతున్నారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 1వ తేదీ నుంచి పెన్షన్ల పంపిణీ కొనసాగుతుంది. శుక్రవారం వరకు డీబీటీ ద్వారా పెన్షన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. అయితే, గత నెల సచివాలయాల దగ్గర పడిగాపులు కాసిన వృద్ధులు.. ఇప్పుడు తమ ఖాతాల్లో పడిన సొమ్ము తీసుకోవడానికి బ్యాంకుల దగ్గర క్యూలు కడుతున్నారు.. బ్యాంకులు ఓపెన్ చేయకముందే.. ఉదయం 9 గంటల నుంచే వాటి ముందు క్యూలు కడుతున్నారు.. అయితే, డీబీటీ ద్వారా డబ్బులు జమ కానివారికి ఇవ్వాల్టి నుంచి ఇంటి దగ్గరే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది..పీ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కోసం ఈ నెల 1,945.39 కోట్ల రూపాయలు విడుదల చేసింది. మొత్తం ఏపీలో పెన్షనర్ల సంఖ్య 65,49,864గా ఉందని.. మూడు రోజుల్లో 64,13,200 మందికి అంటే 97.91 శాతం లబ్ధిదారులకు పెన్షన్లు అందించినట్టు ప్రభుత్వం ప్రకటించింది.. మరోవైపు.. మొత్తం 16,57,361 మందిలో 15,95,482 (96.27 శాతం) మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించింది . 48,92,503 మందిలో 48,17,718 (98.47 శాతం) మందికి డీబీటీ ద్వారా పెన్షన్లు అందించినట్టు పేర్కొంది.. 74,399 మంది బ్యాంకు ఖాతాలు పని చేయకపోవడంతో పెన్షన్ అందలేదని స్పష్టం చేసింది.. పెన్షన్ అందని 74,399 మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించాలని ఏపీ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.. ఈ రోజు, రేపు 74,399 మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించాలని కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తల్లి మృతి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**ములుగు, మే 4 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ మాతృమూర్తి లక్ష్మీబాయి (100) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడకు హనుమకొండ అరవింద హాస్పిటల్ లో శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడవగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియపరచారు. కాగా కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న తరుణంలో అభ్యర్థి బలరాం నాయక్ తల్లిని కోల్పోవడం బాధాకరమని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా టాపర్ గా దుర్గ భవాని

### సన్మానించిన కాంగ్రెస్ మండల నాయకులు



**కన్నాయిగూడెం, మే 4 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇటీవల విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో ములుగు జిల్లా టాపర్ గా కన్నాయిగూడెం మండలం దేవాదుల గ్రామానికి చెందిన విద్యార్థిని తునూరు దుర్గ భవాని నిలువగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు శనివారం రోజున కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.అప్సర్ పాషా,నాయకుల ఆధ్వర్యంలో దుర్గ భవానీని శాలువాతో సన్మానించి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం అప్సర్ పాష మాట్లాడుతూ దుర్గ భవాని తను ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కస్తూరి గాంధీ బాలికల కళాశాలలో బైపిసి చదవగా రెండు సంవత్సరాల ఫలితాలలో 1000/969 మార్కులు సాధించి బాలురలో బాలికలోనూ మొత్తం ములుగు జిల్లా టాపర్ గా నిలిచినందుకు గానూ, తన పై చదువులకు వెళ్లడం కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున మంత్రి సీతక్క సహకరిస్తుందని, దుర్గ భవాని ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి వెళ్లే లాగా చూస్తామని ఆ కుటుంబంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, అన్ని సంఘాల అధ్యక్షు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి



**మౌలాలి, మే 4 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం మీర్పేట్ హెచ్ బి కాలనీలో ఆమె గెలుపు కోసం హెచ్ బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు అంజయ్య డివిజన్ ఇంఛార్జి కంది శ్రవణ్ రెడ్డి జలగం వెంకటేష్ శ్రీనివాస్ ముదిరాజ్ గిరి ఉదయ్ మల్లికార్జున్ అనిల్ సుబ్రహ్మణ్యం ప్రభ ,సునీత నిర్మల, వెంకటేష్ ,జెమిని,శ్రీకాంత్ నవీన్ సమ్మయ్య అఖిల్ సుదర్శన్ సురేష్ మహేష్ గౌడ్ యాకుబ్ జానీ టిల్లు శివ పాల్గొన్నారు

## గెలిచినా ఓడినా ప్రజల మధ్యనే జీవితం

### మహేశ్వరం బీజేపీ ఇంచార్జీ అందెల



**బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అభిమానులు, బీజేపీ పార్టీ శ్రేణుల మధ్య తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శ్రీరాములుకు అయోధ్య రాముడి ఆశీస్సులు ఉండాలని, అభినందనలు వెల్లువెత్తాయి. అంతకుముందు పార్టీ శ్రేణులు ఉదయమే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ గెలిచినా ఓడినా ప్రజల మధ్య తన జీవితం, జీవనం ఉంటుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడాలని కోరారు. మీర్పేట్ కార్పొరేషన్ లో బీజేవైఎం ఉపాధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో రోజు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ, బీజేవైఎం, మహిళామోర్చా సహా అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత వికాస సమితి కరపత్రం విడుదల

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి
- దళిత వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కిన్నెర సిద్దార్థ



**జవహర్ నగర్, మే 4 (నిఘా న్యూస్):** దళిత వికాస సమితి మల్కాజిగిరి పార్లమెంట్ కమిటీ రూపొందించిన కరపత్రాన్ని పట్నం సునీత రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్నం సునీత రెడ్డి మాట్లాడుతూ దళితులు ఈ రోజు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారంటే దానికి ఇందిరా గాంధీ ముందు చూపు విధానాలే కారణం. దేశంలో కోట్లాది మంది దళితులకు ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు పూర్తి స్వేచ్ఛ నిచ్చి జనాభా ప్రాతిపదికన దళితులకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్స్ కల్పించిందని వివరించారు. విద్యా ఉద్యోగ,రాజకీయ రంగాల్లో దళితులకు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్స్ కల్పించి నప్పటికి ఆర్థికంగా అనుకున్నంత అభివృద్ధి సాధించలేదని భావించిన ఇందిరా గాంధీ ప్రణాళిక బడ్జెట్ లో కూడా దళితులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని 1980లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. దళితులపై జరిగే దాడులను అరికట్టడానికి 1989లో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించి సామాజిక భద్రత కలిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. తెలంగాణాలో గడ్డం వెంకటస్వామి, సర్వే సత్య నారాయణలను కేంద్ర మంత్రులుగా,దామోదర్ రాజనర్సింహ, మల్లు భట్టి విక్రమార్కను ఉప ముఖ్య మంత్రులుగా గడ్డం ప్రసాద్ కుమార్ లను అసెంబ్లీ స్పీకర్ గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. దళితులంతా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో దళిత వికాస రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్దార్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమల్ల శంకర్,మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి మీసాల పీటర్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి కొలకలూరి నవీన్,గ్రేటర్ మహిళా అధ్యక్షులు ఇప్ప లావణ్య,కుత్బుల్లా పూర్ నియోజకవర్గం ఇంచార్జి కోరుట్ల లలిత,ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి ఉజ్జల స్టెల్లా, మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జి మల్లిక పాల్గొన్నారు.

# ఢిల్లీలో నరేంద్రుడు మల్కాజ్గిరిలో రాజేంద్రుడు

### చిలుకా నగర్ లో బిజెపి నేతల ఇంటింటి ప్రచారం



**చిలుకా నగర్, మే 4 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కి మద్దతుగా చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా చిలుకానగర్ డివిజన్ పరిధిలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందిని వాకర్స్ నుంచి మంచి స్పందన లభించిందని ఖచ్చితంగా బిజెపి కమలం పువ్వు గుర్తు కే ఓటు వేస్తామని ఢిల్లీలో నరేంద్రడు ఉండాలి, మల్కాజిగిరిలో రాజేంద్రుడు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని గోనె శ్రీకాంత్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల్లో సాధించిన విజయాలను తెలియజేస్తూ ఈటల రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఓటర్లకు వివరించారు. ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో పార్లమెంట్ కు పంపిస్తామని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, తమ్మల రమేష్, తెలంగాణ సంపత్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, పోలోజు శ్రీనివాస్ చారి, సుదర్శన్ రెడ్డి, పోనబోయిన సుధాకర్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, కాసుల రామకృష్ణ గౌడ్, పెరుమాళ్ శివ కుమార్, సబ్బని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీతాండ్రలో వైసిపి నేతల ప్రచారం

### మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించండి



**సంతబొమ్మాళి, మే 4 (నిఘా న్యూస్):** రానున్న ఎన్నికల్లో తమకిచ్చిన రెండు ఓట్లును వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే,ఎం.పి.అభ్యర్థులకు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలించుకొని,సంక్షేమ పథకాలు అర్హులందరూ పొందాలని వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు.శనివారం టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఆరికివలస,చెట్లతాండ్ర, దండుగోపాలపురం, కోటపాడు, వడ్డీతాండ్ర పంచాయతీల్లో గడప గడపకు ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు.నుదుట తిలకంతో బొట్లు పెట్టి,పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెట్లతాండ్ర పంచాయతీలో పంగ రామయ్య, పంగ అప్పన్న, దండుగోపాలపురం సర్పంచ్ మార్పు అశోక్ చక్రవర్తి, మార్పు. నాగభూషణ,ఎంపీటీసీ సభ్యులు పొందల.రామకృష్ణ,కోటపాడు పంచాయతీ సర్పంచ్ కోత. ఇందిరా,వడ్డీతాండ్ర సర్పంచ్ అన్నురావు, ఏ.ఎం.సి. చైర్మన్ ప్రతినిధి సుగ్గు.రామిరెడ్డి,ఎంపీపీ సభ్యులు మేరుగు. రాజేశ్వరి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు కోత సతీష్, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు కెల్లి గోవింద్,వైస్ ఎంపీపీ సభ్యులు నక్క చింతామణి బీమారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పెబ్బేరు ఎంపీపీ శైలజ



**పెబ్బేరు, మే 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని,కార్యకర్తలు నాయకులు పార్టీ అభివృద్ధికి పట్టు వీడకుండా పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి,తిప్పాయపల్లి ప్రస్తుత మాజీ సర్పంచ్ రమా మహేశ్వరెడ్డి, అయ్యవారిపల్లి ప్రస్తుత మాజీ సర్పంచ్ స్వాతి ప్రభాకర్ గౌడ్,వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.వీరితో పాటు 200 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు పందికొక్కుల్లా ప్రజల సొమ్మును మేశారని ఆరోపించారు. అదేవిధంగా ప్రాజెక్టుల పేర్లతో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వదిలివేశారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఎంపీపీ ఆవుల శైలజ పార్టీలో చేరడాని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆవుల శైలజ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పదవులు అలంకార ప్రాయంగానే మిగిలి పోయాయి తప్ప ప్రజాసేవ చేసేందుకు ఏ విధంగా పనికి రాలేదని ఆమె వాపోయారు. సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల్లో తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేశామని అలాంటి మాకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాకు ఎక్కడ గౌరవం దక్కలేదని వారు వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతుందని ఆత్మగౌరవం చంపుకొని మెలగాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రంగాపురం రాంచంద్రారెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,గంధం రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,షకీల్,బాపన్ పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా చేరికలు



**నారాయణపేట, మే 4 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నర్వ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాది రెడ్డి జలంధర్ రెడ్డి, జగదబీ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ జడ్పిటిసి జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు జలంధర్ రెడ్డి కార్యకర్తలతో కలసి ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ప్రచారం చేస్తున్న సమయంలో వివిధ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జలంధర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

## 10 లక్షల నగదు 29 తులాల బంగారం చోరీ

### సంఘటనా స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట, మే 4 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన గౌడ పుల్ల రాములు ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి దొంగతనం గురై 29 తులాల గోల్డ్, 10 లక్షల రూపాయల నగదు చోరీకి గురైనట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు శనివారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిఎస్పీ లింగయ్య, సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై మురళిలు సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసు జాగిలం, క్లూస్ టీంలతో వేలిముద్రలు, క్లూస్ సేకరించి ఈ దొంగతనం కేసు డిఎస్పి లింగయ్య పర్యవేక్షణలో సిఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చోరీ కేసు ఛేదించడానికి ప్రత్యేకంగా మూడు టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఈటలను గెలిపించాలని జమున ప్రచారం



**హబ్సిగూడ, మే 4 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పాలిటెక్నిక్ కాలేజ్ పక్కన గల గంగా యమున సరస్వతి అపార్ట్మెంట్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల సతీమణి ఈటల జమున, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన అపార్ట్మెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు ప్రజలకు చేరువగా ఉండే బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రజల ఆదరణ పొంది కరోనా సమయంలో ప్రజల వెన్నంటే ఉన్న ఈటల రాజేందర్ ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈటల గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి దోహద పడుతుందని అన్నారు. అపార్ట్ మెంట్ వాసులతో మే 13న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ ను గెలిపిస్తేనే అర్హులందరికీ సంక్షేమం



**లోకేశ్వరం, మే 4 (నిఘా న్యూస్):** నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్న పేదలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ఓటును చేతి గుర్తుకు వేయాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. లోకేశ్వరం మడలంలోని ధర్మోరా పంచగుడి, వట్టోలి, గ్రామాలలో శనివారం కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ వ్యవసాయ పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ప్రజలకు అందించే మరిన్ని గ్యారంటీలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి, వట్టోలి మాజీ సర్పంచ్ దడిగే రవి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య నగర్ లో ఈటల ఇంటింటి ప్రచారం



**కుత్బుల్లాపూర్, మే 4 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో డా.ఎస్ మల్లారెడ్డి బక్క శంకర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి గిరివర్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి శేఖర్ యాదవ్ జాకి అంజయ్య వీరేశం సింహాద్రి పురుషోత్తం యాకయ్య బీకే పాండే ఉమేష్ సింగ్ ప్రమోద్ సింగ్ నార్లకంటి దుర్గయ్య నార్లకంటి ప్రతాప్ కృష్ణ సాయిలు చిత్తారి శ్రీను ముదిరాజ్ నందు ముదిరాజ్ శ్రావణ్ గౌడ్ సందీప్ గౌడ్ మహేష్ గౌడ్ అర్జున్ ముదిరాజ్ నరేష్ వెంకట్ మహేష్ అభిద్ మూర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



**ఐఎస్ సదన్, మే 4 (నిఘా న్యూస్):** చంపాపేట్ రాజి రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన గోపికృష్ణ (33) మద్యం బాటిళ్లు (40 క్యార్టర్ చీప్ లిక్కర్)ను గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తుండగా అరెస్ట్ చేశామని ఐఎస్ సదన్ పోలీసులు తెలిపారు. నిందితుడిని విచారించగా సంతోష్ నగర్ పరిధిలో ఉండే సంజీవ్ కుమార్ కు మద్యం సీసాలను అందజేస్తున్నట్లు తెలిపాడని వెల్లడించారు. మద్యం బాటిల్ స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్ కు తరలించా మన్నారు.



లోక్ సభ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు విచ్చేసిన బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జమాల్ సిద్ధికికి శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు ఘన స్వాగతం పలికారు. జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు షబానా మోమిన్, రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు అప్సరపాషా, ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, కోశాధికారి డాక్టర్ రహంతుల్లా, మీడియా కన్వీనర్ డాక్టర్ ఐజాక్ రాజ్ సోషల్ మీడియా జాతీయ ఇన్చార్జి జస్వంత్ జైన్,సమీ, రిదా షాజహాన్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

*-నల్లకుంట, మే 4 (నిఘా న్యూస్):*

## గడప గడపకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**గంభీరావుపేట, మే 4 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను వివరిస్తూ ఇంటింటా విశ్రుత ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు హమీద్, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, బాబు, నాంపల్లీ, నల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం



**బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడీ రాంరెడ్డి అన్నారు. కార్పొరేషన్ లోని 2వ డివిజన్ లో కార్యకర్తలతో కలిసి కాదానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు దేవుళ్ళు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫైనల్ లో గెలిచిన జీలుగుమిల్లి జట్టు



**జీలుగుమిల్లి, మే 4 (నిఘా న్యూస్):** జీలుగుమిల్లి.ప్రాంతం ఏదైనా విజయం మాదే అంటూ జీలుగుమిల్లి క్రికెట్ టీం సత్తా చాటుతోంది. ఎన్నో ఏళ్లుగా ఆట మీద శ్రద్ధతో విజయాలను కైవసం చేసుకుంటూ ముందుకు సాగుతోంది.తాజాగా భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట మండలం మొద్దుల గూడెం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో జీలుగుమిల్లి క్రికెట్ టీం సత్తా చాటింది. ఏడు జట్టులతో తలపడి విజయం సాధించి ఫైనల్ కి రాగా మొద్దులగూడెం టీం తో ఫైనల్ మ్యాచ్ తలపడింది దీనిలో కూడా విజయం సాధించడంతో టోర్నమెంట్ లో మొదటి బహుమతి సాధించింది. విజయం సాధించిన జట్టులో శివ,టోని,వెంకట్,సాయి, భాను, నాగ దుర్గారావు, శివ, రవీంద్ర, సూర్య, అఖిల్, శ్యామ్, నవీన్, సురేంద్రలు ఉన్నారు.వీరిని మండల వ్యాప్తంగా పలువురు అభినందించారు.

## తుర్కపల్లిలో బిఆర్ఎస్ ప్రచారం



**ముస్తాబాద్, మే 4 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి వినోదన్న గెలుపు కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడప తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారంలో భాగంగా గ్రామశాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ-దుర్గప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొడ్డ దేవదాస్,పార్టీ సీనియర్ నాయకులు చందు,రంజిత్, దుర్గాప్రసాద్,భూమయ్య, బాలయ్య,మల్లయ్య,రాజానర్సు, మల్లేష్, ప్రభుదాస్,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సాయి ప్రసాద్,సోషల్ మీడియా వారియర్ సాయి తేజ మోహన్,తిరుపతి,శేఖర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం వెకిలి చేష్టలు తగదు

### జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట, మే 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై బండి సంజయ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి హెచ్చరించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గంట అశోక్,నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ శుక్రవారం సిరిసిల్లలో జరిగిన జన జాతర సభలో మూడు ఫీట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ లు కాంగ్రెస్ ప్రచారం కంటే బిజెపి ప్రచారమే ఎక్కువ చేశారని ఎద్దేవా చేశారు. జన జాతర సభలో గాడిద గుడ్డును చూపెట్టి కేంద్ర ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ఆ సభలో ప్రచారం చేశారు. ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి గాడిద గుడ్డు అడిగినట్టు ఉన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం మీకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏది అడిగితే అది కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తుంది అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీని గెలిపించడానికి స్టార్ కాంపైనర్ రాహుల్ గాంధీ అని, రాహుల్ గాంధీ ప్రచారం తోటి రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వం 400 సీట్లు గెలవబోతుందన్నారు. కరీంనగర్ బండి సంజయ్ కుమార్ కు స్టార్ క్యాంపైనర్ పొన్నం ప్రభాకర్ అని ఆయన చేస్తున్న వెకిలి చేష్టలతో బండి సంజయ్ ని భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు రాజ్యాంగం రద్దు చేస్తామనిచెప్పడం తప్ప, ఇచ్చిన హామీలు అమలకు నోచుకోవడం లేదని, డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకపోవడం, రైతులకు 500 బోనస్ క్వింటాలకు ఇస్తామని ఇవ్వకపోవడం, తులం బంగారం 4000 రూపాయల పెన్షన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బిజెపి ప్రభుత్వంపై అవాకులు చివాకులు పేలడం సరికాదని మండిపడ్డారు. కరీంనగర్ లో గెలవలేని పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలిచాడని ఎందుకు స్థానికంగా గెలవలేక పోతున్నారని ప్రశ్నించారు. కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ రెండు లక్షల భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రామ మందిరం నిర్మించారని రాముని అయోధ్య అక్షింతలను అవహేళన చేసి రేషన్ బియ్యం అని అనడం హాస్యాస్పదమన్నారు. మీరు దేవుళ్లను పూజించడం లేదా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో 12 సీట్లకు పైగా గెలవ బోతున్నామని కేంద్రంలో 400 సీట్లతో అధికారంలోకి రాబోతున్నామని బిజెపి ప్రభుత్వంపై గాని నాయకులపై గాని అవాకలు చవాకులు పేల్చి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు కృష్ణ కాంత్ యాదవ్ మహేష్ యాదవ్ ఎంపీటీసీ రాజేందర్రెడ్డి నాయకులు పత్తి స్వామి రాజ్ విగ్నేష్ శ్రావణ్ యాదవ్ అన్వర్ ఎల్లం మండల నాయకులతోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్ లో కేటీఆర్ రోడ్ షో




### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**నాచారం, మే 4 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని భద్రయ్య గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించే కేటీఆర్ రోడ్ షో సభను విజయవంతం చేయడం కోసం, బూత్ ఇన్చార్జిల, ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ జంగిర్ పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనం గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా కూర్చున్నాడు. మల్కాజిగిరిని పట్టించుకున్న పాపాన పోలేదు ప్రజలారా ఆలోచించండి, ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరిలో ఓటు హక్కు కూడా లేదని స్పష్టం చేశారు. మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్లో ఆదివారం జరిగే రోడ్ షోలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి గెలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు

### పేదల సమస్యలు తీరాలంటే, ఎండీ జాహంగీర్ ను గెలిపించాలి



**అడ్డగూడూరు, మే 4 (నిఘా న్యూస్):** పేదల సమస్యలు తీరాలంటే, పేదల కష్టాలు తెలిసిన నాయకుడు ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం నిస్వార్థంగా నిరంతరం పనిచేస్తున్న, ఎండీ జాహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ప్రజలందరు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, సిపిఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ప్రజలను కోరారు. అడ్డగుడూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు. అనంతరం ఆయన బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ సాగునీరు త్రాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంపై పూర్తి అవగాహన కలిగిన ప్రజల నాయకుడని, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ, ప్రజా పోరాటాలే దిన చర్యగా నిరంతరం ప్రజలలో ఉంటూ, ప్రజల కష్టాలు తెలసిన నాయకుడుగా ప్రజలు అందరించి గెలిపిస్తే, సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతం పేరుతో దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని ప్రజలు ఇప్పటి కైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను అంతం చెయ్యాలని లేని పక్షంలో భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో మనువాదాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండీ జాహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, ప్రజలు ఓట్లు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వళ్లంభట్ల శ్రీనివాసరావు, సురేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములు గుంజుకున్న..

- పరిశ్రమలకు అమ్మి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించారు
- బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు



**మనోహరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్, కూచారం మనోహరాబాద్ గ్రామాలలో విస్తృత స్థాయిలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందరావు గడప గడపకు వెళ్లి ప్రచారం రోడ్డు షోలను నిర్వహించారు. ముఖ్యంగా మనోహరబాద్ మండల కేంద్రంలో పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన షోలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమని రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని వారు తెలిపారు. గడచిన ప్రతి సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజానీకానికి ఒరగపెట్టింది ఏమీ లేదని పేద ప్రజల భూములు గుంజుకొని ఇండస్ట్రీలకు అమ్మి భారీ మొత్తంలో లబ్ధి పొందిందని పేదల ఉసురు పోసు కున్నదని వారు దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే తెలంగాణలో అన్ని గ్రామాలలో సడక్ యోజన కింద బీటీ రోడ్ల నిర్మాణమును చేసినారని గత నాలుగు సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా కరోనా విలయతాండం చేస్తుండగా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నిమిత్తం ఆరు కిలోల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని నేటి వరకు అది కొనసాగుతుందని మరియు కరోనా కాలంలో పేదలకు కరోనా వ్యాపిస్తే కోవిషీల్డ్ కో వ్యాక్సిన్లచే వ్యాధిని సమూలంగా నిర్మించడం జరిగిందని ఒక కోవి షీల్డ్ కార్పొరేట్ హాస్పిటల్లో లక్ష వరకు విలువ చేసి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం దానిని పేద ప్రజలకు ఉచితంగానే ఇచ్చిందని అనేక సేవా కార్యక్రమాలను చేసి కరోనా సమయంలో దేశాన్ని కాపాడుకున్నదని ఈ ఘనత పూర్తిగా కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని కితాభించారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి దేశాన్ని పరిరక్షించుకోవాలని ఆ బాధ్యత మీ అందరి పైన ఉన్నదని వారు ఈ సందర్భంగా తెలుపుతూ ఓటును అర్జించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ చంద్రశేఖర్ ముదిరాజ్ నరేంద్ర చారి, కొల్తూరు మల్లేష్, బిక్షపతి, ఐలయ్య యాదవ్, బిజెపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



కాలజ్ఞాని, దార్శనికుడు 16వ శతాబ్దంలోనే ప్రపంచంలో జరిగే మహత్తులను కాలజ్ఞానం పేరుతో తత్త్వ రూపంలో బోధించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మమం 331జీవ సమాధి పొందిన రోజున బ్రహ్మగారి మఠంలో జరిగే ఆరాధన ఉత్సవాలకు జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని శ్రీ విశ్వకర్మ పౌండేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు విశ్వకర్మ పౌండేషన్ ప్రతినిధి బృందం సభ్యులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

*-బర్కత్‌పుర, మే 4 (నిఘా న్యూస్):*

## హరీష్ రావు రోడ్డు షోను విజయ వంతం చేయండి



**తూప్రాన్, మే 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మున్సిపల్ కేంద్రం బస్టాండు ఆవరణలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాధాకృష్ణ మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి జిల్లా నాయకులు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గతంలో 10 సంవత్సరాల కాలం పాటు అధికారంలో ఉండి ప్రజలకు సన్నిహితంగా సంక్షేమ పథకాలను అమలు పరిచిందని నేడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వివిధ గ్రామాలలో ప్రచారానికి వెళితే ఈసారి కారు గుర్తుకు ఓటు వేస్తామని కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతామని ప్రజల చేత వస్తున్న స్పందనను మీడియా సమావేశంలో పేర్కొంటూ మంగళవారం రోజున భారీ ఎత్తుగా రోడ్ షోలో మాజి మంత్రి హరీష్ రావు సమక్షంలో మూడు మండలాల ప్రజానీకంతో నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, పురం రవి, నాగభూషణం, బజారు చక్రవర్తి, ఆంజనేయులు గౌడ్, సత్య లింగం, గజ్జల కృష్ణ, నర్సింలు ఉన్నారు.

## అమెరికాలో డా.రాజ్ నారాయణ్ కు సన్మానం



**హైదరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** గత 40 సం.లుగా సమాజ సేవలో నిర్విరామంగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం, తెలంగాణ ఇంటెలెక్చుల్స్ ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ను యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ అమెరికా డైరెక్టర్, ప్రొఫెసర్ లావిరి మొర్రో లవరి మోరటౌ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.డేవిడ్ ఏ డైని డేవిడ్, ప్రొ.ఒలివియా హైనెస్, ప్రొఫెసర్ స్టింగ్టే స్క్లబర్, ప్రొ.గాయత్రి పాల్గొని యూనివర్సిటీ నుండి ప్రశంసా పత్రం బొకేతో ఘనంగా సన్మానించినట్లు చెప్పారు.



**సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా బాగ్ అంబర్ పేట్ డివిజన్ లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు చెంగలి చంద్రమోహన్ తదితరులు డివిజన్ లోని రామకృష్ణ నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.**

*-బాగ్ అంబర్ పేట్, మే 4 (నిఘా న్యూస్):*

# సికింద్రాబాద్ లో గెలుపెవరిది..?

- రామ మందిరం పై బిజెపి భరోసా
- అధికార అండతో గెలుస్తామంటున్న కాంగ్రెస్
- ఎమ్మెల్యేల బలంతో విజయం సాధిస్తామని బిఆర్ఎస్ ధీమా
- ఇప్పటివరకు ఈ స్థానంలో కాంగ్రెస్ బిజెపిలదే విజయం

**సికింద్రాబాద్, మే 4 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సీటుపై సర్వత్ర చర్చ జరుగుతుంది. ఇక్కడ జరుగుతున్న ముక్కోణపు పోరులో ఎవరు విజేతగా నిలుస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఈ సారి బీజేపీ నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీ చేస్తున్నారు. ముగ్గురికి ముగ్గురూ బలమైన నేతలే కావడంతో గెలుపుపై ఆయా పార్టీల కార్యకర్తలు ధీమాగా ఉన్నారు. చివరికి విజయం ఎవరిని వరిస్తుందోననేది ఆసక్తిగా మారింది. 1998 నుంచి జరిగిన ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో ఏ పార్టీకైనా వరుసగా రెండుసార్లే విజయం దక్కింది. గడిచిన 25 సంవత్సరాలుగా ఇక్కడ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల మధ్యే పోరు కొనసాగింది. రెండుసార్లు బీజేపీ, మరో మూడు సార్లు కాంగ్రెస్ అన్నట్లుగా అధికార మార్పిడి జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి సికింద్రాబాద్ స్థానంపై బీఆర్ఎస్ కన్నేసిన ఒక్క సారి కూడా సీటు దక్కించుకోలేకపోయింది. ఈసారి ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానంలో గులాబీ జెండా ఎగురుతుందా లేక పదేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ కు అవకాశం లభిస్తుందా అనేది ఆసక్తిగా మారింది. ఒకవేళ బిజెపి విజయం సాధిస్తే హ్యాట్రిక్ సాధించడంతో పాటు 25 ఏళ్లుగా ఉన్న రికార్డును బద్దలు కొట్టినట్లు అవుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. 1957లో సికింద్రాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 12 సార్లు కాంగ్రెస్ విజయం సాధించగా ఐదుసార్లు బిజెపి గెలిచింది. అందులో నాలుగుసార్లు ప్రస్తుత గవర్నర్ బండారు దత్తాత్రేయ విజయం సాధించగా, ఐదవసారి ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గెలుపొందారు. 1971లో ఒకసారి మాత్రమే ఇక్కడి నుండి తెలంగాణ ప్రజాసమితి ఎమ్ఎమ్ హాషీం విజయం సాధించి, ఆ తర్వాత కాంగ్రెస్ నుంచి కూడా ఆయనే గెలుపొందారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్, బిజెపిలో తో పాటు బీఆర్ఎస్ కూడా పోటీ పడుతోంది. ఐదేళ్ల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోరులో బీజేపీనే విజయం వరించింది. ప్రస్తుతం బీజేపీ నుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీ చేస్తున్నారు. గతంతో పోల్చితే ఈసారి పోటీ చేసే అభ్యర్థులంతా పూర్తిస్థాయి రాజకీయ అనుభవం ఉన్నవారు కావడం తో వీరిలో ఎవరు విజేతగా నిలుస్తారో అనేది ఆసక్తిగా మారింది. ఇదిలా ఉండగా ఈసారి ఎన్నికల్లో మోడీ చరిష్మా, రామ మందిర నిర్మాణం పై గెలుస్తామని బిజెపి భరోసాగా ఉంది. అయితే గత ఐదేళ్లుగా కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధ చూపలేదనే అపవాదును మూటగట్టుకున్నారు. అయినప్పటికీ మోదీ గ్యారెంటీలతో వాటన్నింటినీ అధిగమించి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. అలాగే బిఆర్ఎస్ తమ పార్టీ ఎమ్మెల్యేల బలంపై గెలుస్తామనే ధీమాతో ఉంది. గత శాసనసభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింటిని బిఆర్ఎస్ దక్కించుకుంది. బిఆర్ఎస్ నుంచి గెలిచినఎమ్మెల్యేలలో దానం నాగేందర్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు.ప్రస్తుతంఉన్న ఐదుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లోమంచిపట్టు ఉంది. తమ పార్టీ ఎమ్మెల్యేల బలం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు ప్రజల్లో ఉన్న ఆదరణ తమను గెలిపిస్తుందని ఆ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. అదేవిధంగా అధికార పార్టీ కావడంతో కాంగ్రెస్ ఇక్కడి నుండి విజయం సాధిస్తుందని ఆ పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో పాటులోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలు తన విజయానికి దోహద పడుతాయనే వారు అంచనా వేస్తున్నారు.







## యావాపూర్ లో బిఆర్ఎస్ ప్రచారం



**తూప్రాన్, మే 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో గజ్వేల్ నియోజకవర్గం నాయకులు ప్రతాపరెడ్డి మండల నాయకులు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని సాయంకాల సమయంలో నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన నాయకుడు వెంకటరామిరెడ్డి కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, రాజీరెడ్డి, లంబ రమేష్, నరసింహ గ్రామ అధ్యక్షులు సురేందర్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి, ఆంజనేయులు గౌడ్, స్వామి గౌడ్, హరీష్ గౌడ్, పిట్ల సింహం, పిట్ల సత్యం, చాకలి భూములు బి ఆర్ ఎస్ కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయం

### సమస్యల పరిష్కారానికి కృషి

### శేరిలింగంపల్లి ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 4 (నిఘా న్యూస్):** చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇవ్వాలని ఆ పార్టీ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని అన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంటా గెలుపు ఖాయం అంటున్న భీమిలి ప్రజలు



**విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్):** భీమిలి నియోజకవర్గంలో మరోసారి గంటా శ్రీనివాసరావు తన విజయ కేతనాన్ని ఎగురవేయను న్నారు. ప్రచారంలో జోరు పెంచడంతో పాటు అన్ని వర్గాలను కలుపుకుని వెళుతుండడంతో గెలుపు ఖాయమనే తెలుస్తోంది. 2014 నుంచి 2019 దాకా ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిన పాలనను ప్రజలకు గుర్తు చేస్తున్నారు. వైసీపీ స్థానిక ఎంఎల్ఏ పై వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టడంలో గంటా బ్యాచ్ విజయం సాధించింది. మధురవాడ, పీఎంపాలెం, తాళ్లవలస, తగరపువలస, ఎండాడ ప్రాంతాలలో టీడీపీ బలం పుంజుకుంది. గత రెండేళ్లుగా సిట్టింగ్ ఎమ్మెల్యే అవంతి నియోజకవర్గాన్ని పట్టించుకోక పోవడంతో టీడీపీ పట్టు పెరిగింది. కనీసం వారి కోసం ఇప్పుడు కూడా వారి వైపు ఓట్ అడిగే విధానంలో పార్టీలోనే పూర్తిగా నెగెటివ్ అవంతి కి వచ్చింది. టికెట్ కూడా వస్తుందో రాదో అన్న అనుమానం పార్టీ వర్గాలే వ్యక్తం చేసాయి. కానీ పార్టీ తిరిగి టికెట్ ఇచ్చిన ఓటమి తప్పని పరిస్థితి నెలకొంది. గంటా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గంటాతో పాటు అయన కుటుంబ సభ్యులు కూడా ప్రచారం చేస్తున్నారు. క్యాడర్ పూర్తి స్థాయిలో ప్రచారం సాగిస్తోంది. తన గెలుపు ఖాయమని గంత ధీమాగా ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అవంతి మీద ఓటర్లలో పూర్తి నెగెటివ్ ఉంది. గడిచిన ఐదేళ్లలో ఏ ఒక్క అభివృధి చేయలేదని, చీటికి మాటికీ సచివాలయం, రెవిన్యూ సిబ్బంది పై కేకలు వేసేవారని ఫిర్యాదులున్నాయి. ఈ సరి పోటీ కూడా రారు అని అంటున్నారు. భీమిలి లో టీడీపీ జెండా తిరిగి ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది.

## చిరు వ్యాపారులను చిదిమేసిన బిజెపి

### భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, మే 4 (నిఘా న్యూస్):** చిరు, విది వ్యాపారులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అన్యాయానికి గురిచేసిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే వారిని కాపాడుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో వారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులంతా కలిసి చిరు వ్యాపారులు పూలు, పండ్లు చెప్పుల దుకాణ దారులను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ కార్డు నింపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా కులవృత్తులకు, వీది వ్యాపారులకు గుర్తింపు లేకుండా పోయిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం సైతం వారికి అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికార వచ్చిన వెంటనే వీది వ్యాపారులకు కుల వృత్తులను ఆదుకునే విధంగా పథకాలు అమలు చేసేందుకు ముందుకు సాగుతుందని వారికి చేయూతగా నిలిచిపోతుందని తెలిపారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు అండగా నిలిచి అభివృద్ధికి బాసటగా నిలిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు దాకూరి ప్రకాష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు కాల్య నాగరాజు, సోమ రవీందర్ రెడ్డి, ఎండి జలీల్, ఎండి ఇఫ్తాకర్, ఏశాల, నరాల జంగయ్య, ఎన్ఎస్ యూఐ నాయకులు కాల్య, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను మోసం చేసిన బిఅర్ఎస్

- కష్టజీవులకు తోడుగా కాంగ్రెస్
- బిసి బిడ్డను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ అర్.సత్యనారాయణ




**సంగారెడ్డి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం మమై యిందని ఉద్యమకారుల ఆకాంక్షలు గౌరవించి నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ దక్కిందని తెలిపారు. శనివారం పి ఎస్ ఆర్ గార్డెన్ లో మెదక్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మద్దతుగా సిపిఐ (ఎం) పార్టీ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట ప్రజల ఉద్యమకారుల ఆకాంక్షలు నిరిగార్చిందని అన్నారు. ఎన్నో కుటంబాల త్యాగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని పేర్కొన్నారు. ఉద్యమకారుల కుటుబంలో ఒక్కరీ ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో నాల్గు ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదనీ అన్నారు. ఎంపి ఎన్నికలో నీలం మధు ముదిరాజ్ అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు న్యాయం జరిగిందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని చేయలని పిలుపు నిచ్చారు. మోసాలా బి అర్ ఎస్ ముఠాను బొంద పెట్టాలని అన్నారు. ప్రాజెక్టుల్లో పోన్ ట్యాపింగ్ లిక్కర్ స్కాం లలో బి అర్ ఎస్ పార్టీ కురుక పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తె పేదల బతుకులు బాగు పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట మంత్రి కొండా సురేఖ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ టి ఎస్ ఐ ఐ టీ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నాయకులు పులిమామిడి రాజు మెదక్ సంగారెడ్డి సి పిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి..

## పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు పనులు వేగంగా పూర్తి చేయాలనీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామాగ్రి, సిబ్బందికి సంబంధించిన సంబంధించిన రవాణా ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాక్ పోలింగ్ పరిశీలించిన కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సెక్టర్ అధికారులు, సహాయక సెక్టర్ అధికారులకు అంబేద్కర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన మాక్ పోల్ కార్యక్రమాన్ని తగిన సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాకు పోలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ వల్ల ప్రజలకు ఈవీఎంల పనితీరుపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఓటింగ్ సమయంలో సులువుగా తాము ఎంచుకున్న అభ్యర్థికి ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మీడియా సెంటర్ ద్వారా కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు మీడియా సెంటర్లో ఏర్పాటు చేయాల్సినట్లు, మీడియా సెంటర్ వద్ద జర్నలిస్టుల కావలసిన అన్ని రకాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు చంద్రశేఖర్ మాధురి సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టిడిపి బిజెపి నాయకులు

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కె కె రాజు



**విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్):** తాటిచెట్లపాలెంలో గల 45 వార్డు ఎన్నికల కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షం లో 45 వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో 45వ వార్డు పరిధి తారకరామానగర్, సంతోషిమాత కాలనీ, రామచంద్రానగర్ లక్ష్మి నారాయణపురం-2 కి చెందిన టిడిపి,బిజెపి, జనసేనకు చెందిన 200 మంది కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొప్పిశెట్టి రమణ(టీడీపీ), రావూరి రాంబాబు (టీడీపీ), మైలపల్లి హరి (టీడీపీ), ఇప్పిలి జనార్ధన (బీజేపీ), కాయల అప్పలరాజు (బీజేపీ) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, 45 వార్డ్ అధ్యక్షులు పైడిరమణ, కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, హరి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లో బిజేపీ విస్తృత ప్రచారం



**బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ 17వ వార్డ్, 342 బూత్ అధ్యక్షులు ఎం ప్రభాకర్ రెడ్డి, 349 బూత్ అధ్యక్షులు పెద్దింటి సుధాకర్, ఉపాధ్యక్షులు సంబె రవి కుమార్, ఎం సంజీవరెడ్డి, ముద్దం లక్ష్మారెడ్డి, లక్ష్మణ్ రాజ్, శ్రీ శైలం, జే నరేష్, సత్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను గెలిపించాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి

### న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు



**గంభీరావుపేట, మే 4 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం ముచ్చర్ల లింగన్నపేట గ్రామాలలో న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు స్థానిక నాయకులతో కలిసి ఎండను సైతం లెక్కచేయకుండా అడవిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వినోద్ కుమార్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గెలుపే లక్ష్యంగా గ్రామాలలో నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు, గడపగడపకు వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసింది ఏమీ లేదని రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలనుమోసంచేస్తున్నారని అన్నారు, రైతులకు రుణమాఫీ చేయలేరని, కల్యాణ లక్ష్మి ప్రజలకు అందడం లేదని, రైతుబంధు రైతులకు ఇంతవరకు అందలేదనికాంగ్రెస్ పార్టీ అబద్ధపు మోసపూరిత మాటలు ఎవరు కూడా నమ్మవద్దని ప్రజలకు వివరిస్తున్నారు, మళ్లీ కెసిఆర్అధికారంలోకివస్తేసంక్షేమపథకాలుఅన్నిప్రజలకు చేరుతాయని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట యాదవ్ లింగన్న గారి దయాకర్ రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్ రెడ్డి, చెవుల మల్లేశం యాదవ్, దుబాసిరాజు, గంధ్యడపు రాజు, గడ్డి హరీష్ లతో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో.. ప్రొద్దున టిడిపి రాత్రికి వైసిపి

- వైఎస్ఆర్సిపి హ్యాట్రిక్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
- టిడిపి అభ్యర్థి, రాఘువేందర్ రెడ్డి.
- రసవత్తరంగా మారుతున్న రాజకీయం
- బీసీలు అంటే వాల్మీకి లేనా, ఇతర కులాలు బీసీలు కాదా
- ఇతర బీసీ కులాలకు అందని ద్రాక్షగా మారిన రాజకీయం




మంత్రాలయం, మే 4 (నిఘా న్యూస్): నియోజకవర్గమైన మంత్రాలయంలో, నాలుగు మండలాల్లో రోజురోజుకు రసవత్తంగా మారుతున్న రాజకీయం, అదేంటో గాని, పొద్దున టిడిపి తరపున పోటీ చేస్తున్న, రాఘవేందర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరారు. అలాగే చీకటి పడితే, వైఎస్ఆర్సిపి తరఫున పోటీ చేస్తున్న వై బాలనాగరెడ్డ ఆధ్వర్యంలో టిడిపి నుండి వైసీపీలోకి చేరికలంటూ వస్తున్నాయి. ఏది నిజమో ఏది అబద్ధమో తెలియక నియోజకవర్గ ప్రజలు, అయోమయంలో పడ్డారన్నది నూటికి నూరుపాళ్ళు నిజమనే చెప్పాలి. ఇదిలా ఉండగా నాటి నుండి నేటి వరకు వాల్మీకులు అండగా ఉన్నామని, వాల్మీకులకు ఎన్నో పదవులు ఇచ్చామని, ఇది నియోజకవర్గంలోని ప్రజలకు అందరికీ తెలుసు అని, వైఎస్ఆర్సిపి పదవులు అనుభవించిన వాళ్లే మాకు ప్రత్యర్థులయ్యారని వైఎస్ఆర్సిపి నాయకులు ఒకపక్క ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క బీసీలకు టికెట్ ఇచ్చారని బీసీలు ఏకమై టీడీపీని గెలిపించాలని టిడిపి అభ్యర్థి రాఘువేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని, జనాభా ప్రతిపాదన తక్కువ ఉన్న ఎంతోమంది బీసీల కులాలు ఉన్న, కేవలం ఓటు కోసమే తప్ప వారికి చిన్న చిన్న పదవులు కూడా అందటం లేదని, బీసీలు అంటే వాల్మీకి లేనా ఇతర కులాల కాదా అని నియోజకవర్గ ప్రజల బీసీలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కూడా ఈ నియోజకవర్గంలో, రాజకీయ పదవుల అందని ద్రాక్షగా, మారిందని ఇతర కులాల వారు కూడా ఆవేదన చెందుతున్నారు. రాజకీయ నాయకులు పార్టీలు మారుతున్నారు. తప్ప ఇతర కులాలకు అందని ద్రాక్షగా మారిన రాజకీయమని, మేధావులు అంటున్నారు. ఎన్నికల సమయంలోనే ఇలా వాగ్దానాలు చేస్తూ, మేమున్నామంటూ, చెబుతూ, తరువాత ఇతర కులాలకు పదవులు అందని ద్రాక్షగా మారిందని, అంతే,కాకుండా స్వాతంత్ర సమరంలో కానరాని కుల పిచ్చి నేడు రాజకీయ నాయకులు పోషిస్తున్నారని వందేమాతరం నినాదమే మన స్వరాజ్యం అన్న మాటే మరిచారని మేధావులు అంటున్నారు. ఇదిలా ఉండగా మూడుసార్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా, గెలిచిన వై బాలనాగిరెడ్డి పై, టిడిపి తరుపున పోటీచేసి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న, తిక్క రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ అందని ద్రాక్షగా మారిందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. దుర్కొన్న, అంతేకాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో, నియోజకవర్గ ప్రజలు టిడిపి కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పదవి తిక్కారెడ్డికి ఇవ్వడంతో టిడిపి కార్యకర్తలు వాల్మీకులు ఏకమై, టిడిపి అభ్యర్థి రాఘవేందర్ రెడ్డిని గెలిపించాలని చంద్రబాబు నాయుడు సూచించడంతో ప్రచారం జోరుగానే సాగుతుంది, జనం నాడీ ఎటు, ఓటు వేసేది ఎవరికో ఆ రాఘవేంద్రుడికే తెలియాలి మరి. ఇదిలా ఉండగా అధిక సంఖ్యలో ఉన్న వాల్మీకులు ఏకమై టిడిపి తరఫున పోటీ చేస్తున్న, వాల్మీకి చెందిన రాఘవేందర్ రెడ్డిని గెలిపిస్తారా మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించి, వైయస్సార్సీపీ అభ్యర్థి వై. బాలనాగరెడ్డిని గెలిపిస్తారా? అన్ని కులాలు నావే అంటున్న అభ్యర్థులు ఎవరు? నియోజకవర్గ ప్రజలు అందరివాడు ఎవరవుతారు? జనం నాడి ఎటువైపు, అభివృద్ధి చేసి ఉంటే గెలుపు తమది అంటున్న వైఎస్ఆర్సిపి, అభ్యర్థి వై బాలనాగిరెడ్డి, మరింత అభివృద్ధి చేసి చూపిస్తా మంటున్న టిడిపి అభ్యర్థి రాఘవేందర్ రెడ్డి,.

## బాలల కోసం ఆలోచించే వారికే ఓటెయ్యాలి



విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్): వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఓటర్లుకు అవగాహన కల్పించే పోస్టల్ విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలల అభ్యున్నతి ఆలోచించే వారికి ఓటు వేయాలని అవినీతి అక్రమాలకు పాల్పడే వారిని తిరస్కరించాలని కృష్ణారావు నీలవేణి కృష్ణవేణి, సత్యవతి అలేఖ్య,సరోజినీ, గణేష్ మణి కోరారు.

## శేరిలింగంపల్లిలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

### చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ విజయం

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి, మే 4 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దామని మాదాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఎంఎల్ఏ గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం ధీమా వ్యక్తంచేశారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే తెలియచేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## గుండె పోటుతో ఏఎస్సై మృతి



చింతూరు, మే 4 (నిఘా న్యూస్): చింతూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధు లు నిర్వహిస్తున్న పీవీ నాగేశ్వరావు గుండె పోటుతో మృతి చెందారు. శు క్రవారం రాత్రి ఆకస్మికంగా అ నారోగ్యానికి గురి కావడం తో చింతూరు ఎస్సై శ్రీనివాస్ రావు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.ప్రస్తుతం ఈయన ఏడుగుర్రాలపల్లి అవుట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండుగా ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది.

## జవహార్ నగర్ లో బీజేపీ ప్రచారం



జవహార్ నగర్, మే 4 (నిఘా న్యూస్): జవహార్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి జుగ్గి జోగిడి పార్లమెంట్ కో కన్వీనర్ రంగుల శంకర్,కో కన్వీనర్ ముత్యం సుజాత,మద్యాబోయిన రాజు,బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి,జుగ్గి ఇంచార్జ్ బాబు సింగ్,కన్వీనర్ తాళ్లపల్లి లింగం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరాలు పరిపాలించిందని. జవహర్ నగర్ ప్రజలు డంపింగ్ యార్డ్ వల్ల ఎన్నో అనారోగ్యాలకు గురవుతున్నారాని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఒచ్చిన రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్ బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేరని అన్నారు. జవహర్ నగర్ ప్రజలకు సరియైన సదుపాయాలు చేయకుండా దాదాపు 18 లక్షల మంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గుర్తు చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్ట్ ఆర్డన్ను తెచ్చిందన్నార. బిజెపి నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి,ఈటల రాజేందర్ గెలిస్తే తప్పకుండా డంపింగ్ యార్డును హైదరాబాద్ సిటీనలుమూలలో మినీ డంపింగ్ యార్డలను ఏర్పాటు చేస్తారని దానితో పాటు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆర్డర్ ప్రకారం మనకు రావాల్సిన ఉచిత నీరు,వైద్య సేవాలు,చుట్టూ గ్రీనరీ,స్కూల్స్, చుట్టుపక్కల అభివృద్ధి కార్య కలాపాలన్నింటిపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సారి మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ ను బారి మెజార్టీ తో గెలిపించాలని జవహర్ నగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా జవహార్ నగర్ కార్మిక నగర్, వైఎస్సార్ నగర్లో బిజెపి ఇంటింట ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకోసం ప్రచార కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్,నోముల సాయినాథ్, పద్మ,సంతోషి గౌడ్,తదితరలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



### మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్

చింతూరు, మే 4 (నిఘా న్యూస్): చింతూరు మండలం చిడుమూరు గ్రామ పంచాయతీ లోని పాలగూడెం, చిడుమూరు గ్రామాలలో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల. శిరీష, అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి. గీత గెలుపును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ చింతూరు మండల మాజీ అధ్యక్షులు ఎండీ. జహంగీర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఈ నెల 13వ తేది న జరగబోయే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు, అనంతరం కార్యకర్తల సమావేశం లో ఎన్నికలలో కార్యకర్తలు అందరూ కష్టపడి గెలిపించాలని సైకో ప్రభుత్వం పోవాలని, సంక్షేమ పథకాలు ఇచ్చే కూటమి ప్రభుత్వం రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కరణం. లక్ష్మయ్య. చిడుమూరు సీనియర్ నాయకులు బొక్కిలి. రాంబాబు, అరకు పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్. రియాజ్,ఎస్కె. జాఫర్ యూత్ నాయకులు దేశయ్య, పొద్దయ్య, స్వామి, శ్రీను, రాంబాబు, మహిళా కార్యకర్తలు కళ్యాణి, విజయ, పావని బీజేపీ మహిళా నాయకురాలు కన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో గరిష్టంగా పలుకుతున్న ఓటు రేటు..?

### ఓటమి దిశగా కూటమి అభ్యర్థులు



విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్): విశాఖ ఎంపీ స్థానానికి పోటాపోటీగా అభ్యర్థి భరత్ కు మద్దతుగా సినీ నటుడు బాలయ్య ప్రచారం చేయడంతో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. తన అల్లుడు భరత్ గెలుపు కోసం మావ బాలయ్య విశాఖ జిల్లా అంత ప్రచారం చేస్తుండడంతో గెలుపు ఓటముల దోబూచులాట మొదలయింది. ఏపీ పరిధిలో అసెంబ్లీ, లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు రేటు గరిష్టంగా పలుకుతున్న నియోజకవర్గంగా విశాఖ ఎంపీ సీటు నిలుస్తోంది. పోలింగ్ కు ఇంకా పది రోజుల ముందే ఇక్కడ నోట్ల కట్టలు తెగుతున్నాయనే టాక్ వస్తోంది. విశాఖ ఎంపీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున బాలకృష్ణ అల్లుడు శ్రీభరత్ నిలుస్తున్న సంగతి తెలిసిందే.ఒకవైపు ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేక గాలులు వీస్తున్నాయి. ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ భారీ వ్యతిరేకతను ఎదుర్కొంటూ ఉంది. 34 అసెంబ్లీ సీట్లున్న ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ పరువు నిలుపుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం ఇక్కడ ఏవేవో లెక్కలేసుకున్నా ఇక్కడ జగన్ వేవ్ బలంగా కనిపిస్తోంది. ఇక విశాఖ ఎంపీ సీటు పరిధిలో అయితే పరిస్థితి సరేసరి! గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన శ్రీభరత్ ఈ సారి ఖర్చు విషయంలో వెనుకాడటం లేదనే వార్తలు వస్తున్నాయి. ఒకవైపు విశాఖ ఎంపీ సీటు పరిధిలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ ఎత్తున ఖర్చులు చేస్తూ ఉన్నారు. ఖర్చు విషయంలో భరత్ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీకి భారీగా ఖర్చు అవుతోందంటూ ఆయన నిట్టూర్చారు! ఇలా తనకే బాధ కలిగించేంత స్థాయిలో భరత్ ఖర్చు పెడుతున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి! విశాఖ పరిధిలో గీతమ్ భూముల వివాదాలున్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమించి వర్సిటీ నిర్మాణాలు చేపట్టారు అనే అంశం కోర్టుల వరకూ చేరింది. గీతమ్ భూములు ఆక్రమించిందని, ఆక్రమణలోని భూములను స్వాధీనం చేసుకోవడం తథ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిర్మాణాలు విలువైనవి అనుకుంటే.. ఆక్రమణలకు ప్రతిగా ప్రభుత్వానికి భూములను సరెండర్ చేసి వీటిని రెగ్యులరైజేషన్ చేసుకునే అవకాశం కూడా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ వివాదంపై భరత్ కుటుంబం కోర్టును ఆశ్రయించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆక్రమణలను కాపాడుకోవడం విషయంలో కూడా భరత్ కు ఎంపీగా గెలవడం ఒక మార్గంగా భావిస్తున్నట్టుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో వందల కోట్ల విలువ చూసే భూములను కాపాడుకోవాలంటే ఇప్పుడు ఖర్చులకు వెనుకాడకూడదనే లెక్కలను వేసుకున్నట్టుగా ఉన్నారు! ఇక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విశాఖ నుంచి బొత్స ఝాన్సీ బరిలో ఉన్నారు. భరత్ ను ఢీ కొట్టడం అంటే మాటలు కాకపోయినా.. సర్వేలు తమకు అనుకూలంగా ఉన్నాయనే మాట ఈ శిబిరం నుంచి వినిపిస్తూ ఉంది. విశాఖ నగర పరిధిలో సామాన్యులకు జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయనే ధీమా వీరిలో కనిపిస్తోంది. తెలుగుదేశం ఎన్ని అస్త్రాలను సంధించినా, కుయుక్తులు పన్నినా విశాఖలో విజయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అనే ధీమా వీరి నుంచి వ్యక్తం అవుతోంది. లోక్ సభలో యాక్టివ్ గా ఉంటూ ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచిన ఝాన్సీ నగర ఓటరును కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## టిడిపి అభ్యర్థులను గెలిపించాలి

### పాకాల మండలం మొగరాల పంచాయతీలో ఇంటింటి ప్రచారం



చంద్రగిరి, మే 4 (నిఘా న్యూస్): పాకాల మండలం మొగరాల పంచాయతీ లోని జంగాలపల్లి, నేలదానిపల్లి,గొల్లపల్లి గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి, చిత్తూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావుని గెలిపించి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇవ్వాలని శనివారం ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మొగరాల సర్పంచ్ బొట్ట మధు నాయుడు గ్రామకమిటి ప్రెసిడెంట్ అర్.రాజేంద్ర ప్రసాద్,మాజీ సర్పంచ్ ఆనంద చౌదరి,శ్రీహరి నాయుడు తెలుగు యువత నాయకులు ఉమేష్,ధనుంజయ,జ్ఞానేశ్వర్ మురళి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై బొత్స వివరణ



విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్): జెనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ మీద పవన్ కళ్యాణ్ అవగాహన లేకుండా మాట్లాడడం ఏంటి అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాటలను ఎందుకు పట్టించుకోవాలన్నారు. ఆయన మాట్లాడే భాష ప్రజాస్వామ్యబద్ధంగా ఉందా అని మండిపడ్డారు. ఆయన భాష ఆయన హావభావాలు ఏంటని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఏమైనా ప్రతిపక్ష నాయకుడా అని నిలదీశారు. ఆ పార్టీకి ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా వెళ్ళిపోయారన్నారు.ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనేది ప్రజాభిప్రాయ సేకరణ జరగవలసి ఉందని ఆ తర్వాతే చట్టం అవుతుందని తెలిపారు. దీనిపై కొన్ని పేపర్స్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని వాటిని ఖండిస్తున్నామని తెలిపారు.

## పేదలు బతుకుల్లో వెలుగు నింపిన వైసీపీ

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్): నిరుపేదలకు కరోనా సమయంతో పాటు ఐదు సంవత్స రాలు ప్రభుత్వ పథకాలు నిర్విరామంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని, ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు తమకు తప్ప మరే పార్టీకి లేదని విశాఖ పశ్చిమనియోజకవర్గం వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీసురేష్, వార్డ్ అధ్యక్షులు రేవళ్ల సత్యనారా యణ ఆధ్వర్యంలో కొత్త నక్కవానిపాలెం, చెక్ పోస్ట్, శ్రీకృష్ణ సాయినగర్ లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనంద్ కుమారికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణ సాయి నగర్ వాసులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత 19 నెలలుగా పశ్చిమ నియోజకవర్గంలో అందిస్తున్న సేవలు,అదే విధంగా 225 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. టిడిపి ఎమ్మెల్యే గణ బాబు ఎన్నికైన తరువాత ఒక్కసారైనా వచ్చి 59 వార్డు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నిం చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకముందే అభివృద్ధి పనులతో పాటు ఈ వార్డు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న సార్వత్రిక ఎన్ని కలలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వలిగొండలో బిజెపి అభ్యర్థి రోడ్డు షో



**వలిగొండ, మే 4 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వలిగొండ పట్టణ కేంద్రంలో భారీ ఎత్తున రోడ్ షోని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి ఎన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రోడ్డు షో లో భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చిన నన్ను భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడానికి అన్ని సాకులు చెబుతూ కాలం వెలబుచ్చుతుందని 6 గ్యారంటీ పథకాలు అబద్ధాల పథకాలే అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. రాబోయేది కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు వివిధ రకాల మాటలతో ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి రావడానికి పాల్పడుతుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశంలో వివిధ సంస్కరణ ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఆయన అన్నారు. గత పది ఏళ్ల కాలంలో వివిధ దేశాలలో చిక్కుకున్న భారత దేశ పౌరులని కాపాడిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం దేనని అదేవిధంగా రైతులకు సబ్సిడీ మీద ఏరువులు అందిస్తున్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసేలా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాల వలన ప్రపంచ దేశాలు భారతదేశాన్ని పెద్దన్నగా భావిస్తున్నారని రాబోయే కాలంలో భారతదేశం ప్రపంచ దేశాలలో మొదటి స్థానంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఈ అభివృద్ధి పథంలో నడుస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించి నట్లయితే భారతదేశాన్ని మొదటి స్థానానికి తీసుకరావడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబోల్లి మాటలు విని దేశాన్ని అధోగతిపాలు చేయవద్దని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పరిపాలన వలన దేశం ప్రపంచ దేశాలకు దీటుగా నడుస్తున్నదని ప్రపంచ దేశాల ప్రజలు భారతదేశం వైపు చూడడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తి శక్తి మన నరేంద్ర మోడీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బంధారపు లింగస్వామి వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ మారోజు అనిల్ సీనియర్ నాయకులు న్యాయవాది దంతూరి సత్తయ్య గౌడ్ యువ మోర్చా అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి, రేగూరి అమరేందర్, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు కొత్త రామచందర్ యాదవ్, దంతూరి అరుణ్, ముంగమట్ల మహేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు బంధారపు రాములు, మంద నరసింహ, బాసవాడ బిక్షపతి దోగిపర్తి సంతోష్ కుమార్, అప్పిశెట్టి సంతోష్ కుమార్, గజ్జెల శ్రీధర్, ఎల్లంకి మురళి, ఎర్రబోలు జంగయ్య తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రోడ్డు షో విజయ వంతం చేశారు.

## జెకె సిటీ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం




**చింతూరు, మే 4 (నిఘా న్యూస్):** మండుతున్న ఎండల్లో పింఛన్ కొరకు పండు టాకులు పడిగాపులు కాస్తున్న వేళ వారి బాధను చూసి తన వంతు సహాయంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎస్బిఐ బ్యాంకు వద్ద మజ్జిగ కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. బ్యాంకు మేనేజర్ రబ్బాని ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ రబ్బాని మాట్లాడుతూ పింఛన్ల కొరకు సుదూ ర ప్రాంతాల నుండి వృద్ధులు ప్రమాదకరమైన ఎండలో ప్రయాణించి బ్యాంకుకు వస్తున్న రని వేసవి తాపం తో పింఛన్దారులు అనారోగ్య పాలు అవుతారని వడదెబ్బలకు గురవుతారని గ్రహించి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ తన జెకె సిటీ ట్రస్ట్ ద్వారా మజ్జిగ ఏర్పాటు చేసి వృద్ధులకు దాహార్తిని తీర్చి వడదెబ్బ నుండి కాపాడే ప్రయత్నం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు అజీజ్. రమణయ్య, షాజహాన్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



**నాగరం మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులో శనివారం నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్ర రెడ్డి,కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,కిషోర్, రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

*నాగారం మే 4 (నిఘా న్యూస్):*

## మార్చి 26న విచారణకు రమ్మని...
### ఏప్రిల్ 2న రిజిస్టర్డ్ పోస్టు
### ఆర్టీఐ అమలు పట్ల ఇంత నిర్లక్ష్యం
### సెక్షన్ 19(1) మొదట అప్పీల్ విచారణలో ఆర్డీఓ కార్యాలయం వింత పోకడ



**శ్రీకాకుళం, మే 4 (నిఘా న్యూస్):** కోరిన సమాచారం ఇవ్వలేదని సెక్షన్ 19(1) ప్రకారం పిర్యాదు చేసిన అప్పీలు దారునికి మార్చి 26న విచారణకు హాజరు కావాలని ఏప్రిల్ 2న రిజిస్టర్ పోస్టు చేసి లేఖను పంపిన శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువుటద్దం ఈ సంఘటన.దీనికి సంబంధించి పూర్తి వివరములు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు ఆధారాలతో శనివారం పత్రికలకు విడుదల చేశారు. శ్రీకాకుళం మండలం సింగుపురం రెవెన్యూ గ్రామంలో పాత సర్వే నెంబరు 1892/పి కొత్త సర్వే నెంబరు 405-1 లో 1.5 ఎకరాలకు ముడిదాన గురయ్యకు డి పట్టా 1975లో ఇచ్చి ఉంటే వాటి వివరములు,అలాగే డి పట్టా స్థానంలో 2008లో డూప్లికేట్ డి పట్టా జారీ చేసి ఉంటే వాటి ఆధార పత్రములు అందించమని,డి పట్టా లబ్ధిదారుల జాభితా సర్టిఫైడ్ కాపీస్ అందించాలని,మరో రెండు అంశములకు సంబందించిన పూర్తి సమాచారం కోసం మండల తహశీల్దార్ శ్రీకాకుళం కార్యాలయంలో ఫిబ్రవరి19,2024న ఆర్టీఐ యాక్ట్ 2005, సెక్షన్6(1) ప్రకారందరఖాస్తు చేయడం జరిగింది.భూమి రికార్డులకు సంబంధించి ఆర్టీఐ నుంచి మినహాయింపులు లేవని రిట్ పిటిషన్ నెం.16717/2008 యందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు డిసెంబరు4,2008న చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ వారికి, ఏపి చీఫ్ కమిషనర్ ఆఫ్ ఆర్టీఐ యాక్ట్ 2005, హాకా భవన్,హైదరాబాద్ వారికి మధ్య జరిగిన కేసులో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చియున్నారు. అయినప్పటికీ సంబంధిత పౌర సమాచార అధికారి 1,2,3అంశములకు అరకొర సమాచారం అందించి,4 వ అంశంలో భూమి రికార్డులు పబ్లిక్ రికార్డ్స్ అయినప్పటికీ వ్యక్తిగత సమాచారం పేరిటసెక్షన్11(1)కు సంబంధం లేనప్పటికీ సమాచారం అందించుటకు నిరాకరించారు.దీనిపై ఆర్డీఓ శ్రీకాకుళం వారికి మార్చి11,2024న సెక్షన్ 19(1) ప్రకారం మొదట అప్పీల్ చేయడం జరిగింది.సంబంధిత పౌర సమాచార అధికారి నుండి కోరిన సమాచారం అందేలావిచారణజరిపిచర్యలు చేపట్టవలసిన అధికారులు ఆర్టీఐ యాక్ట్ 2005 అమలుకే ఎసరు పెట్టేలా వ్యవరించడం ఆశ్చర్యాన్ని,ఆందోళన కలిగిస్తుంది. మార్చి 26న విచారణకు హాజరు కావాలని కోరుతూ ఏప్రిల్ 2వ తేదిన రిజిస్టర్ పోస్టు చేస్తూ ఆర్టీఐ అమలు పట్ల తమకున్న నిజ స్వరూపాన్ని బయట పెట్టారు.అధికారుల తీరుచూస్తుంటే ఆర్టీఐ పట్ల ఎంతనిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమౌతుంది. ఇప్పటికైనా ఇటువంటి నిర్లక్ష్య చర్యలు మరలా పునరావృత్తం కాకుండా రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకాకుళం వారు,జిల్లా నోడల్ అధికారి డీఆర్వో,జిల్లా సమన్వయాధికారి కలక్టరు తగు తక్షణ చర్యలు తీసుకోవాలని,లేకుంటే ఆర్టీఐ కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఆర్టీఐ ఉద్యమ నేత అనపాన షణ్ముఖ రావు హెచ్చరించారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం




### విజేతలకు బహుమతులు అందజేత

**వైరా, మే 4 (నిఘా న్యూస్):** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని స్వామీజీ ప్రముఖ పూజారి గుగులోతు బిచ్చా సాధు, ఉప్పల్ చలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ అన్నారు. గ్రామంలో వెంకటేశ్వర స్వామి, బుడియా బాపు, ఆంజనేయస్వామి వారి జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి దాత గుగులోతు శ్రీను 5016, ద్వితీయ బహుమతి దాత గుగులోతు నాగేశ్వరరావు 3016లను అందించిన బిచ్చసాదుజి, సైదులు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కరపత్రాల దాత బాధావత్ శోభన్ ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇటువంటి పోటీలను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ ప్రతినిధులను, దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, బాధావత్ శోభన్, గుగులోతు శ్రీను నాయక్, గుగులోతు నరసింహారావు, గుగులోతు మంగ్య, అజ్మీర నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో మహిళా కాంగ్రెస్ సమావేశం



**జవహర్ నగర, మే 4 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి ఈ కార్యక్రమంలోఏఐసిసి నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ క్రిస్టయన్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అనిల్ థామస్, మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల బిజెపి పాలనలో నిరుద్యోగం పెరిగింది. మైనార్టీ,దళిత, ఆదివాసీలకు, మహిళలకు రక్షణ కల్పించలేదు మూక దాడులు జరిపించి అభద్రతకు గురి చేసినారు. ఇప్పటికే మైనార్టీలు భయభ్రాంతులకు గురై జీవిస్తున్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే మా బతుకులు ఎలాంటి పరిస్థితులు ఎదురుకోవాలిసి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని రాజ్యాంగంలో ఉన్న హక్కులు అన్నింటిని కాలరాస్తూ సమాజాన్ని వేల సంవత్సరాలు వెనకకు నెట్టివేయబడే ఏజెండాతో ముందుకు వస్తున్నారాని, బిజెపి మోసపూరిత విధానాన్ని ఎండగట్టారు. మేడ్చల్,మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..నరేంద్రమోదీ ప్రభుత్వం నల్లధనాన్ని తీసుకొస్తామని ప్రజలను నమ్మించి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఏస్తామని పది సంవత్సరాల కాలాన్ని వృధా చేసినారు.అదే క్రమంలో కోవిడ్ 19(కరోన)సందర్భంగా పేద ప్రజలు వలస కార్మికులు ఎదుర్కొన్న ఇక్కట్లు మనందరం చూసినాము అనేకమంది చావులకు కారకుడైన ఈ దేశ ప్రధాని ప్రజావ్యతిరేక పాలనను కొనసాగించాడు.ప్రజలు ఈ అబద్ధాల ప్రధాని బూటకపు వాగ్దానాలను ఎండగట్టాలని కోరినారు. నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోస్కోక మేడ్చల్ జిల్లాలో ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.స్థానిక సమస్యలు పట్టించుకోకుండా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం కాలయాపన చేసినారు. స్థానిక ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చకుండా తెలంగాణ పేరుతో ప్రజల్ని మోసం చేసినారు. అందుకని ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సభను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో కార్పొరేటర్లకు స్థానిక మున్సిపాలిటీకి ఎలాంటి నిధులు కేటాయించకుండా జవహర్ నగర్ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినరని అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మహిళా సమ్మేళనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోక పోగాఅనేకఇబ్బందులకు, కష్టాలకు గురి అయినారాని. స్థానికంగాఅభివృద్ధిచెందాలంటేరాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నిధులతో ముందుకు సాగుతామని అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాసు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అమలు చేసిన పెద్ద నోట్ల రద్దు అనాలోచిత నిర్ణయాన్ని అమలుపరిచే క్రమంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అయినారాని వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసినాననినా మనసు ఎంతో చలించిందన్నారు. జవహర్ నగర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ సమస్యలుతీరాలన్నా, ఇళ్లపట్టాలు రావాలన్న, పారిశ్రామికంగా అభివృద్ధి చెంది పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అందాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం జవహర్ నగర్ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉందని, యువత, మహిళలు ఆలోచించుకుని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనం,రోడ్ షోలలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్



**చింతూరు, మే 4 (నిఘా న్యూస్):** చింతూరు మండలం చిడుమూరు గ్రామ పంచాయతీ లోని పాలగూడెం, చిడుమూరు గ్రామాలలో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల. శిరీష, అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి. గీత గెలుపును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ చింతూరు మండల మాజీ అధ్యక్షులు ఎండీ. జహంగీర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఈ నెల 13వ తేది న జరగబోయే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు, అనంతరం కార్యకర్తల సమావేశం లో ఎన్నికలలో కార్యకర్తలు అందరూ కష్టపడి గెలిపించాలని సైకో ప్రభుత్వం పోవాలని, సంక్షేమ పథకాలు ఇచ్చే కూటమి ప్రభుత్వం రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కరణం. లక్ష్మయ్య. చిడుమూరు సీనియర్ నాయకులు బొక్కిలి. రాంబాబు, అరకు పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్. రియాజ్,ఎస్కె. జాఫర్ యూత్ నాయకులు దేశయ్య, పొద్దయ్య, స్వామి, శ్రీను, రాంబాబు, మహిళా కార్యకర్తలు కళ్యాణి, విజయ, పావని బీజేపీ మహిళా నాయకురాలు కన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తమాపై అవగాహన అవసరం

### సూపరింటెండెంట్ డా.చంద్ర ప్రియ



**వికారాబాద్, మే 4 (నిఘా న్యూస్):** ఆస్తమా లక్షణాలను అనుసరించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, (పల్మా నాలజిస్ట్) ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రప్రియ వెల్లడించారు. కొడంగల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరు గుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్, (పల్మానాలజిస్ట్) ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ చంద్ర ప్రియా వెల్లడించారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవంను పురస్కరించుకొని వారు మాట్లాడుతూ 2024 ప్రపంచ ఆస్తమా దినోత్సవం థీమ్ ఆస్తమా ఎడ్యుకేషన్ ఎంపోవర్స్ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఆస్తమా వ్యాధి లక్షణాలపై అవగాహన పెంచుకోవడం అవసరమన్నారు. ప్రజలు అస్తమా పై అవగాహన లేని కారణంగా కొందరు ఆస్తమా వ్యాధికి గురవుతున్నారని తెలిపారు. తద్వారా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కి గురై సకాలంలో వైద్యం చేయించుకోకపోతే ఆస్తమా తీవ్రతరమైతే ప్రాణాంతకం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కారణాలు తెలిపారు. పరిశ్రమ ప్రాంతాలలో నివసించే ప్రజలకు పరిశ్రమల నుంచి వెలువడే వివిధ రకాల రసాయనల కాలుష్యం ధూమపానం అలవాటుతో తల్లిదండ్రులు ఆస్తమా వ్యాధి గ్రస్తులైతే, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి దుమ్ము, ధూళి అధికంగా ఉండే ప్రదేశాలలో నివసించే వారికి, పెంపుడు జంతువులతో చలి తీవ్రతతో తదితర కారణాలు తెలిపారు. లక్షణాలు గొంతులో పిల్లి కూతలు కూయడం, రాత్రి సమయంలో, తెల్లారే సమయంలో నిరంతర దమ్ము, దగ్గు, చాతి పట్టినట్లు అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కొందరిలో నిరంతరం తుమ్ములు, తదితర లక్షణాలు తెలిపారు. పైన సూచించిన లక్షణాలు నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాంతకమయ్యే అవకాశం ఉందని వివరించారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కు గురై, ఊపిరితిత్తులు వాపుకు గురవుతాయని తెలిపారు. తద్వారా గాలి (ప్రాణవాయువు) ఆక్సిజన్ ప్రవేశించే మార్గం పూర్తిగా మూసుకుపోయే పరిస్థితి దాపురిస్తుంది, దీంతో శ్వాసకు అడ్డంకులు ఏర్పడి, గాలి సరియైన ప్రమాణంలో అందక రోగులు దగ్గు ఆయాసంతో విపరీతంగా బాధపడుతుంటారని వివరించారు. కావున పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సకాలంలో సంబంధిత డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. డాక్టర్లను సకాలంలో సంప్రదించడం వలన తగిన మాత్రలు, ఔషధాలతో, ఇన్ హెల్లర్ తో చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. పేర్కొన్నారు. ఆస్తమా వ్యాధికి గురైన వారికి ప్రాణాయామం (బ్రీతింగ్ ఎక్సర్సైజ్) ప్రతిరోజు చేయాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆస్తమా వ్యాధి సోకే ఆస్కారం ఉందని తెలిపారు. దీనినే వైద్య పరిభాషలో చైల్డ్ హుడ్ ఆన్సెట్ ఆస్తమా అంటారని వివరించారు. అందరూ ఆరోగ్య నియమావళి పాటించాలని సూచించారు. ధూమపానానికి దూరంగా ఉండాలి. పొల్యూషన్ కు గురి కాకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దుమ్ము ధూళితో జాగ్రత్తలు పాటించాలి. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా తీసుకుంటూ, సరైన నిద్ర, ప్రతినిత్యం వ్యాయామం, ప్రాణాయామం (బ్రీతింగ్ ఎక్సర్సైజ్) చేసుకుంటూ, ఆరోగ్య నియమావళి పాటించి, రోగనిరోధక శక్తి పెంచుకుని, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



**శ్రీ రంగాపురం మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన 60 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ నాయకుడు రవి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు బీరం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.**

*-పెబ్బేరు, మే 4 (నిఘా న్యూస్):*

# అభ్యుదయానికి నిదర్శనమే రామకథ

- వేల సంవత్సరాలుగా ప్రజలను ప్రభావితం చేస్తున్న రామకథ
- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి
- ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ప్యాపిలి, మే 4 (నిఘా న్యూస్):** వ్యక్తి ధర్మము, కుటుంబ ధర్మము, సంఘధర్మము ఈ ధర్మత్రయాన్ని వంట బట్టించే త్రివేణీ సంగమమే రామకథ అని, కొన్ని వేల సంవత్సరాలుగా ఒక కావ్యము ప్రజల్ని ఇంతగా ప్రభావితం చేస్తూ వస్తున్నదంటే మారే దేశకాల పరిస్థితులకు ఆ రచన ఎంత అనుగుణంగా ఉందో ఆలోచించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం సిద్దనగట్టు గ్రామంలో వెలసిన రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకు మార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవ చకులు,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, గ్రామ పెద్దలు ముడియాల సూర్యప్రకాశ్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, యం.చంద్రశేఖర్ రెడ్డి, యం.ఆదినారాయణ రెడ్డి, యం. భాస్కర రెడ్డి,డి.తిమ్మయ్య , కె.కర్ణుడు, డి.శంకరయ్య, డి. అప్పయ్య, డి.కేశవయ్య, కె.నరసింహుడు, డి.రాముడు, కె.ఓబులేసు, మల్లిఖార్జున, కె.శ్రీదేవి, డి.రంగమ్మ, డి.రామేశ్వరమ్మ, లక్ష్మీదేవి, రాములమ్మ, సరస్వతి, నాగలక్షుమ్మ, వెంకటేశ్వరమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం జయంతి వేడుకలు



**అశ్వారావుపేట, మే 4 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు 102 వ జయంతి సందర్భంగా అశ్వారావుపేట జలగం యువసేన భాద్యులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వెంగళరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలగం వెంగళరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిక్కం గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఉన్నంతకాలం జలగం వారి మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జలగం వారసులు పేద ప్రజలకు జలగం ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షపాతిగా జలగం కుటుంబం మొత్తం పేరు సంపాదించుకుందని వారి సేవలను కొనియాడారు. నమ్మినవారికి అండగా ఉంటూ బడుగు బలహీన,గిరిజన వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటున్న జలగం కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. తరంతరం జలగం సేవలు నిరంతరం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జలగం అభిమానులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం



- పరిహారం అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీది
- బిఆర్ఎస్ నేతల మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు
- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, మే 4 (నిఘా న్యూస్):** దేశంలో నిరుపేదల బతుకులు మారాలంటే దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ రావాలని టిపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శని వారం గజ్వేల్ పట్టణంలో ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు. గత పార్ల మెంట్ ఎన్నికల్లో గజ్వేల్ నియోజక వర్గ ప్రజలు 25 వేల మెజార్టీ ఇచ్చారని నేడు నీలం మధు ముదిరాజ్ 25 వేల పైచిలుకు మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి గజ్వేల్ నియోజక వర్గ అభివృద్ధి కోసం అధిక నిధులు తెస్తానని అన్నారు. బి అర్ ఎస్ ప్రభుత్వం లో గజ్వేల్ నియోజక వర్గం అభివృద్ధి చెందలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మోసాల పై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. బీసీ బిడ్డను పార్లమెంట్ పంపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులను గుప్పిట్లో పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బంది పెట్టిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోమనం చెప్పిందే చేస్తారని అన్నారు. ఏక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు ఇబ్బందులు కలిగినా నేను స్వయంగా వస్తానని కార్యకర్తలు మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి భారీ మెజారిటీతో ఎంపి అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం

### ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఎండీ డా.ఎవిటా ఫెర్నాండెజ్




**హైదరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఫెర్నాండెజ్ స్టార్క్ హోమ్ (బంజారాహిల్స్), ఫెర్నాండెజ్ హాస్పిటల్ (బొగ్గులకుంట) లో శనివారం అంతర్జాతీయ మిడ్‌వైఫ్ (మంత్రసాని) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్,ఎండీ డా.ఎవిటా ఫెర్నాండెజ్ తెలిపారు.2017 నుండి తెలుగు రాష్ట్రాలకు మంత్రసాని సేవలను పరిచయం చేయడంలో అగ్రగామిగా ఉన్న ఫెర్నాండెజ్ ఫౌండేషన్ పోషణ, జీవన వృద్ధి(ట్రీ ఆఫ్ లైఫ్), అనుసంధానానికి ప్రతీకగా మిడ్‌వైఫ్ (మంత్రసాని)ల తత్వానికి గౌరవప్రదంగా ఈ వేడుకలను నిర్వహించామన్నారు. ఈ సంబరాలు తల్లిదండ్రులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అనుభవజ్ఞులైన మంత్రసానులతో పాటు ఫెర్నాండెజ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్‌లకు ఆతిథ్యం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి ఫౌండేషన్ బృందం ప్రత్యేకంగా మిడ్‌వైఫరీ ఓపెన్ హౌస్ చికిత్స అందించారని తెలిపారు. మిడ్‌వైఫరీ నేతృత్వంలోని సహజ జననాల ప్రపంచం గురించి ప్రత్యేకమైన అవగాహనను అందించారన్నారు. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన మంత్రసానులు కాబోయే తల్లులకు మిడ్‌వైఫరీ సంరక్షణ, సమగ్ర సమాచారాన్ని వివరిస్తూ మార్గనిర్దేశం చేశారని తెలిపారు. ఇందులో పాల్గొన్నావారు ప్రసవ నొప్పులను తగ్గించే లక్ష్యంతో అరోమాథెరపీ, వాటర్ బర్త్ వంటి వినూత్న పద్ధతులను తెలుసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెర్నాండెజ్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తారకేశ్వరి ఎస్, మిడ్‌వైఫరీ సర్వీసెస్ డైరెక్టర్ ఇందర్‌జీత్ కౌర్ పాల్గొన్నారు.

## ఇంట్లోనే ఓటు వేసిన వయోవృద్ధులు



**పెబ్బేరు, మే 4 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో అర్హులైన వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ ప్రక్రియను శనివారం మొదలు పెట్టారు. ఈ మేరకు అధికారులు, వృద్ధులు, వికలాంగుల దగ్గరకు వెళ్లి హోమ్ ఓటింగ్‌లో భాగంగా వారితో ఓటు వేయించు కుంటున్నారు. ఎన్నికల అధికారులు గుర్తించిన వృద్ధుల ఇండ్లకు చేరుకొని ప్రత్యేకంగా వృద్ధుల ఓట్లు వేయించేలా చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎనిమిది మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రొసిడింగ్ అధికారి డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ రాఘవేందర్ రావు,అంగన్ వాడి కార్యకర్త లలితమ్మ పాల్గొన్నారు.

# అసమర్ధులు అందలం ఎక్కుతున్నారు

- వారికి రాజ్యాంగం, అభివృద్ధి పైన కానీ అవగాహన ఉండదు
- జై భారత్ అభ్యర్థి వి వి లక్ష్మీ నారాయణ

**విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్):** విద్యావంతులందరూ ఎలక్షన్ రోజున అశ్రద్ధ చేయకుండా ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని జై భారత్ పార్టీ అధ్యక్షుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ పిలుపు ఇచ్చారు. రైతు బజార్ దగ్గర ఉన్న ఆక్సిజన్ టవర్స్ లో తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యావంతులు ఎక్కువగా ఓటింగ్ కు దూరంగా ఉంటున్నారు. పట్టణాల్లో ఓటింగ్ శాతం గ్రామాల కంటే చాలా తక్కువగా ఉంటుంది ఇది ఆందోళన కలిగించే విషయం పట్టణాలలో ఉద్యోగస్తులు ఎలక్షన్ రోజున సెలవు ఉంటుందని కాబట్టి బద్ధకించి బయటకు రాకపోవడం లేదా సొంత పనులు చూసుకుంటూ ఓటు వేయడం లేదు అందువల్ల అసమర్ధులు అందలం ఎక్కుతున్నారు. వారికి రాజ్యాంగం పైన కానీ, అభివృద్ధి పైన కానీ, అవగాహన లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడి రాష్ట్రం అప్పులపాలయ్యింది కాబట్టి విద్యావంతలందరూ ఓటింగ్ లో పాల్గొని సమర్ధులైన వారిని ఎన్నుకుని చట్టసభలకు పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. తాను జై భారత్ పార్టీ తరఫున విశాఖఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు అయిన 'టార్చ్ లైట్' గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే విశాఖ నార్త్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అన్ని సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆక్సిజన్ టవర్స్ లో నివాసం



ఉంటున్న అపార్ట్మెంట్ వాసులందరూ మిమ్మల్ని అసెంబ్లీకి పంపే బాధ్యత మాది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత మీది అంటూ తమ సమస్యలు ఆయనకు వివరిస్తూ రైతు బజార్ లో మిగిలిపోయిన కూరగాయల వ్యర్థాలను ప్రక్క సందులో రోడ్డుమీద వేయడం వలన తమ రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని వాసన భరాయించ లేక పోతున్నాం మున్సిపాలిటీ వాళ్లకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకొనే నాథుడే లేరు మీరు గెలిచిన వెంటనే తమ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. అందుకు జేడీ స్పందిస్తూ మీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొని దానిని అమలు చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆంధ్ర క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు

- అభివృద్ధికి ముమ్ముంద మరింత కృషి
- ఏసీఏ 71వ వార్షిక సర్వసభ్య సమావేశం

**విశాఖపట్నం, మే 4 (నిఘా న్యూస్):** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రా రెడ్డి వెల్లడించారు. శనివారం స్థానికంగా ఉన్న ఓ హోటల్‌లో ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 71వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి సమర్పించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను, ట్రెజరర్ ఎ.వి.చలం నివేదించిన ఆడిటెడ్ అకౌంట్స్, బడ్జెట్ రిపోర్ట్‌ను సభ్యులు ఆమోదించారు. తర్వాత ఏసీఏకు సంబంధించిన క్రికెట్, స్టాడింగ్ కమిటీలను నియమించారు.




అనంతరం గవర్నింగ్ కౌన్సిల్ ఇద్దరి ప్రతినిధుల ఫలితాలను ఎన్నికల అధికారి రమాకాంత్ రెడ్డి వెల్లడించారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షులు పి.రోహిత్‌రెడ్డితో పాటు ఏసీఏ ఫుల్ మెంబర్లు, అపెక్స్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. ఏసీఏ మాజీ సీఈవో డా. ఎం.వి.శివారెడ్డిని ఏసీఏ వార్షిక సర్వసభ్య సమావేశం అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. ఎం.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఇన్నాళ్లు ఏసీఏ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఏసీఏకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## క్రషర్ క్వారీలో పడి యువకుడి మృతి



**కీసర, మే 4 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం. నెలరోజుల వ్యవధిలోనే మరో యువకుడు క్రషర్ క్వారీలో పడి గౌతమ్ (21) వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. ఓ కంపెనీలో సేల్స్ మ్యాన్ గా పని చేస్తున్న గౌతం వీకెండ్ సందర్భంగా తన స్నేహితులతో కలిసి శనివారం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని మహాలక్ష్మి క్రషర్ క్వారీలో ఈతకని వచ్చాడు. కాలం కల్సిరాక సరదా కాస్త ప్రాణం తీసింది. మృతుడు గౌతం ఫోటోలు దిగుతూ క్రషర్ క్వారీలో నీటిలో దిగుతూ లోతైన గుంతలు ఉండటంతో అదపుతప్పి నీట మునిగి మృత్యువాత పడ్డాడు. మృతుడి గౌతమ్ స్వస్థలం సైనిక్ పురి ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు. ఈ సమాచారం అందుకున్న కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ మనకొద్దు

- ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టండి
- సాగునీటి సమస్య రానివం: మంత్రి తుమ్మల



**సత్తుపల్లి, మే 4(నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను మార్చాలనీ బీజేపీ కుట్ర చేస్తోంది అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి సత్తుపల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్ లలో ప్రసంగించారు. దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు వర్గాల వారు ప్రమాదంలో పడిపోతారని, అలాంటి సర్కారు మనకొద్దని అన్నారు. ఈ పదేళ్లలో మన రాష్ట్రానికి కేంద్రం చేసిందేమీ లేదని తెలిపారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. ఇక కర్ర పట్టుకుని కేసీఆర్ జనం లోకి వస్తున్నారనీ, ఆయనను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయని విమర్శించారు.అక్రమంగా సంపాదించిన లక్షా యాభై వేల కోట్లను దాచుకునేందు కేంద్ర ప్రభుత్వంతో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటేసి రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు. గోదావరి జలాలను తీసుకొచ్చి, ఇక్కడి రైతుల వ్యవసాయ భూములకు నిరందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రఘురాంరెడ్డిని ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపుదామని, జాతీయస్థాయిలో సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు.బీజేపీ, బీ ఆర్ ఎస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి.. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం ఎంపీ స్థానానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా సింహాద్రి అప్పన చందనోత్సవం



**విశాఖపట్నం,మే4(నిఘా న్యూస్):** సింహాద్రి అప్పన చందనోత్సవ వైభోగం మొదలైంది. ఏడాది పొడవునా సుగంధ భరిత చందనంలో కొలువుండే సింహాద్రి నాధుడు ఒక్క వైశాఖ శుద్ధ తదినాడు మాత్రమే భక్తులకు తన నిజరూప దర్శనం గావిస్తారు. దీనినే భక్తులంతా చందన యాత్రగా చందనోత్సవంగా పిలవడం జరుగుతుంది. దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాల లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ఈనెల 10న అప్పన్న చందనోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతియేటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది ఆలయ ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిపించనున్నారు. చందనోత్సవం రోజు తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు భక్తులకు స్వామి తన నిజరూప దర్శనం గావిస్తారు. రాత్రికి సహస్ర ఘట్టాభిశేకము అనంతరం తొలివిడత చందన సమర్పణ గావిస్తారు. శాస్త్రోక్తముగా చందనము అరగదీత ప్రారంభం. ఈ నేపథ్యంలోనే శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారు జామున చందనము అరగ తీసే కార్యక్రమాన్ని శాస్త్రోక్తముగా ప్రారంబించారు. తొలుత చందనం చెక్కకు ఆలయ బేడ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహితులు కరి సీతారామాచార్యులు అర్చకులు, వేద పండితులు, అధ్యాపకులు తొలుత విశ్వక్సేన, పుణ్యా హవాచనం పూజలు గావించారు. అనంతరం చందనం చెక్కని శిరస్సుపై ఉంచుకొని వేద మంత్రాలు మృదు మధుర మంగళ వాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం తొలి విడతగా చందనము అరగతీసే కార్యక్రమాన్ని ప్రధానార్చకులు గొడ వర్తి శ్రీనివాసాచార్యులు ప్రారంభించారు. ఇలా అరగదీసిన పచ్చి చందనము స్వామి పాదాలు చెంత ఉంచి అర్చన గావించారు. అనంతరం చందనము అరగ తీసే సిబ్బందికి నూతన వస్త్రాలు, చందనము చెక్కలు అందజేశారు. ఈవో శ్రీనివాస్ మూర్తి, జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్, ఏఇవో లు ఎన్, ఆనంద్ కుమార్, పాలూరి నర్సింగ రావు, సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, పర్యవేక్షకులు వెంకట రమణ చందనము అరగ తీశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com